స్థాపితం 1920
రెడ్డి అండ్ కో
గోపాలపురం తూ. గో. జిల్లా
కుష్ఠు బొల్లి మేహవ్రణ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ-ఆయుర్వేద ఔషధములు బంధించును
→ కేటలాగు సలహా ఉచితము.

మా బ్రాంచీలు
1. నెల్లూరు కావుబీధి 2. విజయవాడ-గాంధి నగరం (శాలూరా ఆఫీసువద్దకు) 3. సికింద్రాబాదు 3560 కింగ్సువే. 4. వాల్తేరు - ఆర్ ఎన్. పోస్టు. 5. బరంపురం సిటీ హైస్కూలు రోడ్డు. 6. రాజమండ్రి-మెయిన్ రోడ్డు. (విజయటాకీసు ప్రక్కన) 7. ఖర్గపూర్-మలంచా రోడ్డు పోస్టాఫీసుదగ్గర.

Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 211

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శుక్రవారం 3-11-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కె. వీరాస్వామి గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

గుల్జాతీసంఘంవైఖరిపై కేంద్రానికిఫిర్యాదుకుఆంధ్రప్రభుత్వ నిర్ణయం

పరతుల నతిక్రమించి వ్యవహరిస్తున్నదని అభిప్రాయం

కమిషన్ పక్షపాతధోరణిని బయటపెట్టాలని ప్రతిపక్షనాయకులపట్టుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 8:

గుల్జాతీసంఘం పరిశీలనాంశములను అతిక్రమించి, పక్షపాతవైఖరిని అవలంబిస్తున్నదని ప్రధానమంత్రికి, కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది. ఈ సంఘంవారి పక్షపాతవైఖరిని బహిరంగముచేయాలనే ప్రభుత్వదృక్పథమును ప్రతిపక్షాల నాయకులు కూడా సమర్థించారు.

ఆంధ్రదేశ పర్యటనలో గుల్జాతీ కమిషన్ ఆంధ్ర ప్రజానీకము అభిప్రాయాల పట్ల సానుభూతి చూపించటము లేదనీ, ప్రజలు విజ్ఞప్తులు సమర్పించుకుంటూ వుంటే సంఘం అధ్యక్షుడు ముఖము మాడ్చు కొంటున్నారని సంఘము సభ్యులను కలుసుకున్న కొంతమంది పార్లమెంటు సభ్యులు చెపుతున్నారు.

ఉప్పల్‌లో జరిగినట్లుగా తిమముందు ప్రదర్శనములు జరుగకుండా చూడవలసిందిగా కమిషన్ అధ్యక్షుడు ప్రభుత్వానికి వ్రాశారు. కమిషన్ సభ్యుల పట్ల తీర్యాదచూపించి పాదరసముతో స్వాగతము చెప్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వము ప్రజాధ్యక్షులను కోరింది. ఉద్యోగులను ఆదేశించింది. ప్రజలు ఆ విధముగానే కూటనిలచేస్తారు. అయితే గుల్జాతీకమిషన్ మైసూర్ మహారాష్ట్రాలు అక్కడి ప్రజాప్రతినిధులు ఇచ్చే అంకెలను సానుభూతితో స్వీకరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చిన అంకెలను పోగటాను ఎక్కడికక్కడ కంకిస్తున్నారు. అంతేగాక గోదావరి, కృష్ణా నదులలో మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు కెపుతున్నంత ప్రవాహములేదని పూనా బెంగుళూరు పరిశోధన శాలలు పంపిన పరిశీలనా ఫలితమును గుల్జాతీ కమిషన్ తిప్పి పంపివేసినట్లు తెలుస్తున్నది. గోదావరిలో ఎక్కువ ప్రవాహము వున్నదని, మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలు కోరుతున్నట్లు నీటిని కృష్ణకు మళ్లించవచ్చని నిరూపించుటకు వీలుగా కమిషన్ అంకెలను సృష్టించదలచింది. విచారణపద్ధతి, ధోరణి చూస్తూవుంటే 1951 పథకాన్ని తిరగతోడుటకు కావలసిన అంకెలను తయారు చేయదలచుకున్నట్లు స్పష్టముగా కనిపిస్తున్నది.

నిన్న జరిగిన సమావేశములో ప్రతిపక్షాలనాయకులు గుల్జాతీకమీషన్ విచారణలో చూపుతున్న పక్షపాతవైఖరిపట్ల రాష్ట్రప్రభుత్వము బాగా నిక్కచ్చిగా వ్యవహరించి వుండవలసిందని చెప్పినట్లు తెలుస్తున్నది. ఏమైనా ఇప్పటికైనా గుల్జాతీ సంఘం వారి ఉద్దేశ్యాన్ని గుర్తించి మందుకు వారిని పంపివేయవలసి వచ్చిందని చెప్పడం జరిగింది. కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపు విషయంలో ఆంధ్రప్రదేశ్ అవసరాలను, హక్కులను వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇంతకు పూర్వమే గుల్జాతీ సంఘం వారికి సమగ్రమైన విజ్ఞప్తి కొకదానిని సమర్పించి వున్నారు.

ఆ విజ్ఞప్తిలో ఈ క్రింది అంశాలు వున్నాయి: 1951 లో కృష్ణా, గోదావరి జలాలను వివిధ రాష్ట్రాల మధ్య కేటాయిస్తూ జ్ఞానింగ్ కమిషన్ చేసిన ఏర్పాటును తిరుగ తోడుటకు పెద్ద మార్పులు చేయుటకు యత్నము జరుగుతోంది. అర్థశాస్త్రబద్ధముకింద ఇరిగేషన్ కమిషన్ ప్రతిపాదించినవిధానమును ఆమలు జరిపి, ఇరిగేషన్ అభివృద్ధిని జాతీయ సమస్యగా పరిగణిస్తున్నట్లు ఆ ప్పటికే కదీజలాలను కేటాయించినప్పుడు ప్లానింగ్ కమిషన్ చెప్పింది. అయినప్పటికీ ప్లానింగ్ కమిషన్ ప్రాంతీయ అభివృద్ధికి ముఖ్యంగా జాతీయస్థాయి, ప్రజల సమష్టి సౌభాగ్యము దృష్ట్యా వనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాముఖ్యము ఇచ్చారు. ప్లానింగ్ కమిషన్ అనుసరించిన పద్ధతి సవ్యమైనది. దూరదృష్టితో కూడినది. నిరాశాపరియమైనది. ప్రస్తుతము జరుగవలసింది, దేశములో ఆహార సంపద ముఖ్యముగా బియ్యం వుత్పత్తి అధికము అవ్వాలి, ఈ కృషితో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధినికూడా సాధించవచ్చును.



మనవాళ్లు

ఇయి ఓ వందుచ్చుకోండి-ఎలక్షనూ పొలిటిషియన్లా వేల్తాయి.

శ్రీ అల్లూరి కడెం ప్రాజెక్టు సందర్శన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: పబ్లిక్ పనుల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అక్టోబరు 30 వ తేదీన కడెంప్రాజెక్టు, అందలి ఆయకట్టును సందర్శించారు.

కెంజేళ్ళ క్రితం ఈ డాము గోదావరి వరదలవల్ల దెబ్బతిన్నది. ఇప్పుడు పునర్నిర్మాణం చాలావరకు పూర్తయింది. తాత్కాలికి ఏర్పాట్లుచేసి గత జులైలో ఆయకట్టుకు నీరు అందేట్లుచేశారు. పునర్నిర్మాణానికి రు. 160 లక్షలు అవుతుందని అంచనా వేశారు.

అమెరికా చేతిరిగి అణ్వాయుధ పరీక్షలు

వాషింగ్టన్, నవంబరు 8:

గగనమండలంలో అణ్వాయుధ పాటవపరీక్షలు కొనసాగించేందుకు అమెరికా సన్నద్ధమైవుండగలదని అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న నిక్కడ వెల్లడించారు. పరీక్షల అవసరమేర్పడితే అప్పుడు వాటికి పీటికి తడుముకోక సిద్ధమైవుండడమే తమ అభిమతమని ఆయన విశదంచేశారు కూడా.

అణ్వస్త్రశక్తి పరీక్షా సమస్యపై అధ్యక్షుడు కార్యాలయంలో శ్రీ కెనెడీ జాతీయభద్రతా మండలితో సమాలోచనలు జరిపారు. ఆమీదట చేసిన ప్రత్యేక ప్రకటనలో శ్రీ కెనెడీ పై విషయంవెల్లడించారు.

రష్యాపలె రాజకీయ కారణాలుచెప్పి మునపటికారణాల సాకుతో అమెరికా ఆకసంలో అణ్వస్త్ర పరీక్షలు జరిపేది లేదని శ్రీ కెనెడీ స్పష్టంచేశారు.

సోవియెట్ రష్యా జరిపిన పరీక్షల వల్ల స్వాతంత్ర్యప్రియ ప్రపంచం రక్షణలో అమెరికా తన భాగ్యతలను నిర్వహించేందుకు అణ్వస్త్ర పరీక్షలు అవసరమైతే, అవసరమైన మేరకే పరీక్షలు జరుపగలదని శ్రీ కెనెడీ హామీయిచ్చారు.

ఇకముందు గగన మండలంలో అమెరికా జరిపే పరీక్షలు వీలైనంతకుచ్చ అణుధూళిని వదిలల్ల గలవని ఆయన తెలియజేశారు.

నూనవజాతి సంక్షేమాన్ని అణుమాత్రమైనా దృష్టిలో పెట్టుకోక రష్యా పరంపరగా అణ్వస్త్రశక్తి పరీక్షలు జరిపేసిందన్నారు.

రష్యా ఎంత సాధించి వున్నప్పటికీ మొత్తంమీద సైనికపాటవంలో వ్యవస్థలో అమెరికాకు మరకదేశానికి పోలికే లేదు పొమ్మన్నారు.

సైనిక శక్తిలో అగ్రస్థానం నిలుపుకోవేందుకు అమెరికా తన కార్యక్రమాలలో భారీ చర్యలు తీసుకొన్నదనీ, ఆ అధిత్యతను అమెరికా ఎన్నటికీ వదులుకోదని నొక్కివక్కాణించారు.

సిక్కు కోర్కెల దర్యాప్తు సంఘం: మాస్టర్ తారాసింగ్ నిరసన

దాని నిర్ణయాలను తాము పాటించవలసిన పనిలేదని ప్రకటన

అమృత్‌సర్, నవంబరు 2: ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం నిర్ణయాలకు నేను కానీ, నాపార్టీ కానీ నిబద్ధం కావలసిన అగత్యం నైతికంగా లేదు అని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు పత్రికల వారికి వెల్లడించారు.

సిక్కుల ఎడల వివక్షత చూపుతున్నారనే ఆరోపణను సిక్కులు ఇచ్చుకుంటులు పరిశీలిస్తున్నారనేఆరోపణను విచారించటానికి బుధవారం నాడు ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించింది.

ఈ సంఘాన్ని నియమించే సందర్భంలో కనీసం మమ్మల్ని సంప్రతించనైనా లేదు. అది ఏకపక్ష సంఘం. ఆ సంఘం ఒక పక్షపు వివ్వాసాన్ని [illegible] ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన సంఘాన్ని నియమించకుండ ఆ సంఘం సిఫార్సులు ప్రభుత్వాన్ని సంతృప్తి పరచవచ్చు కాని అకాలీ దళానికి దర్యాప్తు సంఘం నిర్ణయాలను ఆమోదించేంగుకూ ఆమోదించకపోయేందుకూ కూడ స్వేచ్ఛఉంది, అని శ్రీ తారాసింగ్ అన్నారు.

దర్యాప్తు సంఘంలోని సభ్యుల పేర్లకు తాము వ్యతిరేకులం కామనీ, అయితే తమను కానీ అకాలీ దళాన్ని కానీ సంప్రతించి వారిని సంఘంలో నియమించక పోవటమే శోచనీయమనీ శ్రీ తారాసింగ్ అన్నారు.

వారిలో ఏ ఒక్కరిని గురించి నాకు కనీసం తెలియనైనా తెలియదు. ప్రభుత్వం తన బలంపై ఆధారపడివస్తున్నది కాని న్యాయాన్ని ఖాతరుచేస్తున్నట్లు లేదు. అని శ్రీ తారాసింగ్ అన్నారు.

రామన్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ జనసంఘాలతో అకాలీదళ్ ఎన్నికల పొత్తుకుదుర్చుకోలేదనీ, మిగిలిన రాజకీయ పక్షాలతో ఒప్పందం చేసుకోవటానికి అకాలీదళ్ ప్రయత్నిస్తున్నదనీ శ్రీ తారాసింగ్ అన్నారు.

అణ్వస్త్రపరీక్షల విరమణకు భారత్ ప్రభృతిదేశాల తీర్మానం ఆమోదం

అగ్రరాజ్యాలవ్యతిరేకత: రష్యా, అమెరికాల ఆక్షేపణల త్రోసివేత

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), నవంబర్ 8:

అణ్వాయుధ పాటవపరీక్షలను నిలిపివేయాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన రాజకీయసంఘం గతరాత్రి తీర్మానించింది. భారత్ నాయకత్వాన ప్రతిపాదించబడిన ఈ తీర్మానానికి అనుకూలంగా 69 ఓట్లు రాగా ప్రతికూలంగా 21 ఓట్లు పడినవి. 11 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

తటస్థులకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు లేనిదేపరీక్షలనిలుపుదలకుఅస్సారంలేదనీ, పాశ్చాత్యరాజ్యాలు చేసిన వాదనలను నిరాయుధీకరణ ఒప్పందం పరంగా అయితేనే పరీక్షలను నిలిపివేయ వీలవుతుందనే రష్యా వాదనలను రాజకీయ సంఘం త్రోసిపుచ్చింది.

భారత్ ఆగ్రహంతో ముందుకు నడిపించబడిన తీర్మానంలోని కార్యాచరణ విభాగాన్ని ప్రతిఘటించడంలో సోవియట్ రాజ్యకూటం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, కోమింటాంగ్ చైనా, గ్రీస్, లక్సెంబర్గ్, ఇటలీ, స్పెయిన్, టర్కీలతో చేతులు కలిపింది.

తటస్థదేశాలకు లోబడి అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయడానికి అణ్వాయుధాలుకల రాజ్యాలు పిలైనంత త్వరగా సమావేశానికి రాగలవని సమితి ప్రధాన రాజకీయ సంఘం ఆశిస్తున్నదిగా అనే దక్షిణ అమెరికా రాజ్యాల సవరణనుకూడా సోవియెట్ రాజ్యకూటం వ్యతిరేకించింది.

వోటింగ్‌కు ముందు సోవియెట్ ప్రతినిధుల సెమ్యన్ సారాఫ్కిన్ మాట్లాడుతూ అణ్వాయుధ పరీక్షలరద్దుకు వివిధ దేశాలమధ్య ఒప్పందానికి ఒక చెంప కృషి జరుగుతుండగా వేరొక చెంప పరీక్షలను వాయిదా వేయాలనే భారత్ ప్రభృతిరాజ్యాల తీర్మానాన్ని తాము బలపరచజాలమనిస్పష్టం చేశారు.

అమెరికా, బ్రిటన్‌లకూడా ముసాయిదా తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నవి.

తీర్మానాలతో యుద్ధ బెదరింపులు ఆగిపోవనీ, నిరాయుధీకరణ ఒక్కటే ప్రమాదాలను నివారించగలదని, అందుచేతనే భారత్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామని శ్రీ పారాఫ్కిన్ తెలియజేశారు.

అమెరికా సోవియెట్ రష్యాపై దెబ్బతీయడానికి భారీ ఎత్తున సైనిక సన్నాహాలు చెయ్యడానికి వీలైన పరిస్థితులను కల్పించడం, రష్యా తన రక్షణ పాటవాన్ని పెంపొందించుకోకుండా చెయ్యడం లక్ష్యంగా పెట్టుకొని అమెరికా, బ్రిటన్, దక్షిణాఫ్రికా, జపాన్, థాయ్‌లాండ్, పాశ్చాత్యమిత్రరాజ్యాలు కొన్ని వ్యవహరిస్తున్నవన్నారు. ఈ కుయత్నాలు విఫలం కాకమానవన్నారు. రష్యా అత్యధిక బలమైయుద్ధోన్మాదులు అణ్వస్త్ర యుద్ధంలోకి దిగకుండా నివారించ కలుగుతుందన్నారు.

బెర్లిన్‌లో పాశ్చాత్య రాజ్యాలు రెచ్చగొట్టే చర్యలు తీసుకొంటున్నవనీ, అక్కడ అజాగ్రత్తవల్ల జరిగే ఒక్క దుస్సంఘటన కానీ, శత్రుచర్య కానీ అణ్వస్త్ర యుద్ధానికి దారితీయగలదని హెచ్చరించారు.

పరీక్షల విరమణకు అణ్వస్త్రాలు కల రాజ్యాలు సాధ్యమైనంతి త్వరలో ఒప్పందం జేసుకోదగునని దక్షిణ అమెరికా రాజ్యాలు భారత్ నాయకత్వాన ఆరు రాజ్యాలు, ప్రతిపాదించిన అసలు తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదించినవి. దీనిని 86-10 వోట్లతో ఆమోదించారు. ఐదుగురు వోటింగ్‌లో పాల్గొనలేదు.

పూర్తి తీర్మానంపై వోటింగ్ వివరాలు

సవరణలతో సహా వున్న పూర్తి తీర్మానాన్ని భారత్, నేపాల్, ఘనా, సంయుక్త అరబ్‌రిపబ్లిక్ ఇథియోపియా యుగోస్లావియాలు ప్రతిపాదించినవి. తీర్మానం 72-21 వోట్లతో ఆమోదించారు. ఎనమండుగురు వోటింగ్‌లో పాల్గొనలేదు.

పరీక్షల విరమణకు సంబంధించి వివిధ దేశాలు చేసుకోవలసిన ఒప్పందాన్ని శీఘ్రగతిని రూపొందించవలసిందని అణ్వస్త్రాలు పొందివున్న రాజ్యాలను అభ్యర్థిస్తూ విడిగా ఒక పారాగ్రాఫ్ చేర్చబడింది. దానిపై వోట్లు తీసుకోగా 81 అనుకూలంగా వచ్చినవి; పది ప్రతికూలంగా పడినవి; మరి పదిమంది వోటింగ్‌లో పాల్గొనలేదు.

బ్రిటన్ అనుకూలంగా వోటు చెయ్యగా రష్యా వ్యతిరేకించింది. ఫ్రాన్స్ అమెరికాలు ఎటూ వోటు చెయ్యలేదు.

మరి 2 అస్త్రాల పరీక్ష

ఇటీవల ప్రేల్చినది 57 మెగాటన్నులదట

వాషింగ్టన్, నవంబరు 8: సోవియట్ రష్యా నిన్న ఉదయం KKనమండలంలో మరి రెండు అణ్వాయుధాలను పరీక్షార్థం ప్రయోగించినట్లు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది.

ఈ పరపలో రష్యా ఇప్పటికి 30 అస్త్రాలను ప్రయోగించింది. పైరెండూ సాధారణశక్తి కలిగినట్టివి.

రష్యా ఈమధ్య ప్రేల్చిన బ్రహ్మాండమైన ఉదజనిబాంబు 57 మెగాటన్నుల పటిమ కలదని టర్కీలోని సోవియట్ రాయబారి శ్రీ నికిటా ఇగోవ్ ప్రకటించినట్లు ఇస్తాంబుల్ నుంచి వార్త అందింది. ఆయన మాస్కోనుంచి గతి రాత్రి విమానంలో ఇస్తాంబుల్ చేరుకొన్నారు.

63 ఏప్రిల్ వరకు థాంట్ సమితి ప్రధాన కార్యదర్శి

మండలి రహస్య సమావేశం ఏర్పాటు

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు నవంబరు 3, బర్మాప్రతినిధి శ్రీ థాంట్‌ను ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొనడం నిమిత్తం భద్రతామండలి నేటి ఉదయం భారత కాలమాన ప్రకారం 9-30 గంటలకు సమావేశం జరుపుతున్నట్లు గతరాత్రి అధికారరీత్యా ప్రకటించబడింది.

1953 ఏప్రిల్ వరకు శ్రీ థాంట్‌ను ప్రధాన కార్యదర్శి పదవికి నామినేట్ చెయ్యడం నిమిత్తం జరుగుతున్న మండలి సమావేశానికి పత్రికా విలేఖరులు, ప్రేక్షకులు రావీలులేదట. సమితి కార్యాలయంలో ఉన్నతి పదవులకు అభ్యర్థుల గురించి చర్చ జరిగే అవకాశము ఇతరులను రానివ్వకపోవడం సమితి సంప్రదాయమై వున్నది.

మండలి ప్రస్తుత అధ్యక్షుడు, సోవియెట్ ప్రతినిధి అయిన శ్రీ వాలెరియన్ జోరిన్ శ్రీ థాంట్‌తోను, అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్‌తోను సంభాషణలు జరిపిన మీదట మండలి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

అంతకుముందు శ్రీ థాంట్ బ్రిటిష్, ఫ్రెంచి ప్రతినిధులు శ్రీ పాట్రిక్ డీన్, శ్రీ ఆర్మండ్ బెర్నార్డ్‌లతో సమాలోచనలు జరిపారు.

తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవికి తను గురించి మండలిచేసే సిఫారసుపై సమితి సర్వప్రతినిధిసభలో చర్చ జరిగినప్పుడు తాను చెయ్యగల ప్రకటన పాఠాన్ని అగ్రరాజ్యాల ప్రతినిధులకు శ్రీ థాంట్ చూపినట్లు తెలుస్తున్నది. ఈయన పేరును మండలి సూచించడంతో ఇక తిరుగులేదనుకొంటున్నారు. సమితి సమావేశం శుక్రవారం మధ్యాహ్నమే జరుగగలదని తెలియవచ్చింది.

సమితి ప్రధాన కార్యదర్శికి ఎంతో మంది ఉన్నత పలహాదారులు వుండాలి, వారాయే దేశాలకు చెందినవారై వుండాలి అన్న అంశాలపై శ్రీ థాంట్ అగ్రరాజ్యాల ప్రతినిధులతో సవివరంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

విస్తృతప్రాతిపదిక పై 8 రాష్ట్రాలలో పోటీ

అవసరమైతే అధికారం స్వీకరించే ప్రతిపక్షంగా వ్యవహారం: స్వతంత్రపార్టీ ప్రణాళిక

బొంబాయి, నవంబరు 3:

ప్రభుత్వపక్షానికి ప్రత్యామ్నాయంగా నిర్దిష్టభావాలుకలిగి ప్రజలు కోరినవెంటనే పరిపాలనాబాధ్యతను స్వీకరించగలిగిన ప్రతిపక్షంగా వ్యవహరించగలనని స్వతంత్రపార్టీ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానంచేసింది.

అలాంటి ప్రతిపక్షపు ప్రాధాన్యతను గురించి సర్వే సర్వత్రా లాభైశ్వర్యవహరించే కాంగ్రెస్ తత్వాన్ని ఇష్టపడనివారి ప్రతి ఓటరూ కాంగ్రెస్‌కు అధికారం మరి కొంతకాలం కట్టబెట్టి నిరాకరిస్తాడనే ఆశాభావాన్ని స్వతంత్రపార్టీ ఎన్నికలప్రణాళిక నెల్లడించింది. అధికారాన్ని మరోసారి కాంగ్రెస్‌కు కాలికి పే ఏకపక్ష ప్రభుత్వం నిరంతరం కొనసాగదని గుర్తించి ఓటర్లు స్వతంత్రపార్టీ అభ్యర్థులు ఎన్నికలలో నిలదీసప్పుడల్లా వారికి ప్రజాస్వామ్యపరిరక్షణార్థం ఓటు చేయగలరని ఎన్నికల ప్రణాళిక ఆశించింది.

ఈ ప్రణాళిక ముసాయిదాను నవంబరు 24 వ తేదీన ఆగ్రాలో జరిగే పార్టీ ప్రతినిధి మండలిలోనూ, 25 వ ప్రారంభమయ్యే జాతీయ సభలోను చర్చిస్తారు.

పార్టీ ముసాయిదా ప్రణాళికను పత్రికలవారికి విడుదలచేస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మసానీ జాతీయ మహాసభకు మూడువారాలు ముందుగానే ప్రణాళిక ముసాయిదాను విడుదలచేస్తున్నామనీ, ప్రజలు పత్రికలూ ప్రజాస్వామ్యమ గుణంగా ప్రణాళికను చర్చించే అవకాశం ఇవ్వటానికి ఇలా చేస్తున్నామనీ అన్నారు.

స్వతంత్రపార్టీ దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో విస్తృత ప్రాతిపదికపై పోటీచేస్తున్నదనీ, కనీసం రెండు రాష్ట్రాలలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం దెబ్బతిని మిశ్రమప్రభుత్వస్థాపనకు మంతనాలు ప్రారంభించుకోవలసిన పరిస్థితి ఏర్పడగలదని తాము ఆశిస్తున్నామనీ శ్రీ మసానీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, మద్రాస్, పంజాబ్, మైసూరు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీ పోటీచేస్తూ ఉన్నదని, ఒరిస్సాలో గణతంత్ర పరిషత్‌ను స్వతంత్రపార్టీలో విలీనం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, అవి సఫలమైతే పార్టీ ఆ రాష్ట్రంలోకూడా పార్లమెంటుకుపోటీ చేయగలదనీ శ్రీ మసానీ అన్నారు.

ప్రణాళికారచన సంఘం రెండు రోజులక్రితం బెంగుళూరులో సమావేశమై 5000 పదాలతో ఈ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను రూపొందించింది. ఈ సంఘంలో శ్రీయులు రాజగోపాలాచారి, రంగా, మున్షీ, మసానీలు ఉన్నారు.

'స్వేచ్ఛ ద్వారా సౌభాగ్యం' అనే మకుటంతో వెలువడిన స్వతంత్రపార్టీ ప్రణాళిక ఈ విధంగా వివరించింది.

'అకుంఠితమైన సమర్థమైన ప్రభుత్వాన్ని ప్రజలు వాంఛిస్తున్నారు. వారికా ప్రభుత్వాన్ని పొందే అర్హతఉంది. కాని ఇంతవరకూ పొందలేకపోయారు. అలాంటి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రభుత్వం మంచిపార్టీ చేతులలో ఉండటమేకాక బలీయమైన జాగృతిమైన ప్రతిపక్షం అవసరం. అలాంటి ప్రతిపక్షం లేకపోవటయే కాంగ్రెసుపార్టీ గత 15 సంవత్సరాలుగా పతనమైపోవటానికి చాలావరకూ కారణం. సోషలిస్టు పార్టీలవంటి పార్టీలు, కమ్యూనిస్టు పార్టీవంటి పంచమాంగదళమూ అలాంటి ప్రతిపక్షపు అవసరాన్ని తీర్చలేవు.'

'జాతీయ జీవనానికి సంబంధించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ లోటును భర్తీ చేయటానికి ప్రముఖ దేశభక్తుడైన రాజాజీ నాయకత్వాన స్వతంత్రపార్టీ రూపొందింది. ఓటర్లు తమ నిర్ణయాన్ని పార్టీకి అనుకూలంగా ప్రకటిస్తే స్పష్టమైన ప్రత్యామ్నాయ పరిపాలనావిధానం కలిగి ప్రజలు కోరిన వెంటనే ప్రభుత్వ బాధ్యతలు చేపట్టగలిగిన ప్రతిపక్షం దేశానికి సమకూరుతుంది.' అని ఎన్నికల ప్రణాళిక వివరించింది.

ప్రణాళిక వివరించిన పార్టీ ముఖ్య సిద్ధాంతాలలో ఒకటి పార్టీ సభ్యుల స్వేచ్ఛ. పార్టీ విధానప్రకటనలో కానీ, ఎన్నికల ప్రణాళికలోకాని చేర్చని విషయాలలో పార్టీ సభ్యుల భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని పార్టీ అరికట్టదు. అలాంటి విషయాలలో శాసనసభలలో కానీ వెలుపలకానీ తమ వ్యక్తిగత అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించుకునే స్వాతంత్ర్యం స్వతంత్రపార్టీ సభ్యులకు వుంటుంది. కాంగ్రెసు హయాంలో పార్టీలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయమే నిలుస్తున్నది. కాని ఈపద్ధతిలో ఆయా సమస్యలపై దేశంలో ప్రజల అభిప్రాయమే నిలుస్తుంది అని ప్రణాళిక వివరించింది.

ఈఅంశాన్ని వివరిస్తూ శ్రీ మసానీ మద్యనిషేధంవంటి సమస్యలను ప్రణాళికలో ప్రస్తావించలేదనీ ఆ సమస్యలపై పార్టీ సభ్యులు యథేచ్ఛగా తమ వ్యక్తిగతాభిప్రాయాలు వెల్లడించవచ్చు ననీ అన్నారు.

మీపార్టీ ఏపార్టీతో సైతం ఎన్నికల పొత్తులు పుత్తుండా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ మసానీ 'అలాంటిపొత్తు ఏ పార్టీతోనూ పెట్టుకోగూడు' అని సమాధానమిచ్చారు.

అయితే ప్రతిపక్షాలను బీట్టి కాంగ్రెసు పక్షం లబ్ధి పొందకుండా చూడటానికిగాను తిమువారీ ఇతర పక్షాలతో ఎన్నికల పొత్తు పెట్టుకొని ఒక సమాధానానికి వచ్చే అవకాశం లేకపోలేదని శ్రీ మసానీ అన్నారు.

రోడ్లమీద బాకాసంచా కాల్చకూడదు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: దీపావళి పండుగ సందర్భంలో పబ్లిక్ ప్రదేశాలలో రోడ్లమీద బాణాసంచా కాల్చకూడదని, అట్టివారు హైదరాబాదు నగర పోలీసుచట్టం 67 (పి) వ సెక్షన్ క్రింద శిక్షార్హులని నగర పోలీసు కమీషనర్ తెలియజేస్తున్నారు.

అఖిలభారత సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: అఖిలభారత సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5 వ తేదీన ఆగ్రాలో జరిగే పార్టీ ప్రతినిధి మండలిలోనూ, 25 వ ప్రారంభమయ్యే జాతీయ సభలోను చర్చిస్తారు.

పార్టీ ముసాయిదా ప్రణాళికను పత్రికలవారికి విడుదలచేసి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మసానీ జాతీయ మహాసభకు మూడువారాలు ముందుగానే ప్రణాళిక ముసాయిదాను విడుదలచేస్తున్నామనీ, ప్రజలు పత్రికలూ ప్రజాస్వామ్యమ గుణంగా ప్రణాళికను చర్చించే అవకాశం ఇవ్వటానికి ఇలా చేస్తున్నామనీ అన్నారు.

స్వతంత్రపార్టీ దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో విస్తృత ప్రాతిపదికపై పోటీచేస్తున్నదనీ, కనీసం రెండు రాష్ట్రాలలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం దెబ్బతిని మిశ్రమప్రభుత్వస్థాపనకు మంతనాలు ప్రారంభించుకోవలసిన పరిస్థితి ఏర్పడగలదని తాము ఆశిస్తున్నామనీ శ్రీ మసానీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, మద్రాస్, పంజాబ్, మైసూరు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీ పోటీచేస్తూ ఉన్నదని, ఒరిస్సాలో గణతంత్ర పరిషత్‌ను స్వతంత్రపార్టీలో విలీనం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, అవి సఫలమైతే పార్టీ ఆ రాష్ట్రంలోకూడా పార్లమెంటుకుపోటీ చేయగలదనీ శ్రీ మసానీ అన్నారు.

ప్రణాళికారచన సంఘం రెండు రోజులక్రితం బెంగుళూరులో సమావేశమై 5000 పదాలతో ఈ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను రూపొందించింది. ఈ సంఘంలో శ్రీయులు రాజగోపాలాచారి, రంగా, మున్షీ, మసానీలు ఉన్నారు.

'స్వేచ్ఛ ద్వారా సౌభాగ్యం' అనే మకుటంతో వెలువడిన స్వతంత్రపార్టీ ప్రణాళిక ఈ విధంగా వివరించింది.

'అకుంఠితమైన సమర్థమైన ప్రభుత్వాన్ని ప్రజలు వాంఛిస్తున్నారు. వారికా ప్రభుత్వాన్ని పొందే అర్హతఉంది. కాని ఇంతవరకూ పొందలేకపోయారు. అలాంటి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రభుత్వం మంచిపార్టీ చేతులలో ఉండటమేకాక బలీయమైన జాగృతిమైన ప్రతిపక్షం అవసరం. అలాంటి ప్రతిపక్షం లేకపోవటయే కాంగ్రెసుపార్టీ గత 15 సంవత్సరాలుగా పతనమైపోవటానికి చాలావరకూ కారణం. సోషలిస్టు పార్టీలవంటి పార్టీలు, కమ్యూనిస్టు పార్టీవంటి పంచమాంగదళమూ అలాంటి ప్రతిపక్షపు అవసరాన్ని తీర్చలేవు.'

'జాతీయ జీవనానికి సంబంధించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ

శ్రీనాథమహాకవి రచించిన

శృంగారనైషధము

వేదము వేంకటరాయశాస్త్రిగారి సర్వాంకషవ్యాఖ్యతో మరల అచ్చుపడినది. ఇందు ప్రకాశిక విజ్ఞప్తిలో శ్రీ హర్షునిగూర్చియు శ్రీనాథునిగూర్చియు నూతనాంశములు గలవు. వెల రు. 20/- తపాలుచార్జి రు. 2/15 రు. 22/- మనియార్డరు పంపువారికి గ్రంథము రెజిస్టరు బుక్కుపోస్టుద్వారా పంపబడును. వి. పి. పద్ధతి లేదు.

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్

4, మల్లికేశ్వరస్వామి గుడి సందు,

లింగి సెట్టి వీధి, మద్రాసు - 1.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండరు నోటీసు నెం: 10 TS/CCII/తే 27-10-61

ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు 'ఏ' క్లాసు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండియు, కేంద్రప్రభుత్వము లేక మరే యితర రాష్ట్రప్రభుత్వముల కంట్రాక్టర్లనుండియు, యీ క్రింద తెలిపిన పనులు చేయుటకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్టోర్సు డివిజను, నాగార్జునసాగర్ డామ్, విజయపురి నార్తు, మిరియాలగూడ తాలూకా నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 27-11-61 వ తేదీ సా॥ 4 గంటలవరకు సీలుచేసిన టెండర్లు అందుకొనబడి, అదేదినం సా॥ 4-15 గంటలకు తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాకుమెంట్లు కావలసిన వారు పైవారి ఆఫీసునుండి 1-11-61 తేదీనుండి 25-11-61 తేదీవరకు ఒక్కొక్క సెట్టునకు రు 10-20 వంతున ఖరీదు చెల్లించి పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టుమొత్తం	పని పూర్తి చేయవలసిన కాలం	కంట్రాక్టు స్వభావం
1.	మెసర్సు రామకృష్ణా సిమెంట్సు మూచర్లనుండి విజయపురికిరోడ్డు మార్గమునసిమెంటు చేర వేయుట విజయపురిలోని వర్క్సు సైటులోగాని, డిపార్టుమెంటువారి గిడ్డంగులో గాని పై సిమెంటును దింపుట, డిపార్టుమెంటు వారు తెలుపు ప్రకారము సిమెంటు బస్తాలను చక్కగా పేర్చి పెట్టుట	రు. 2,960	6 నెలలు	కే2

(సం) సి. దొరైస్వామి

సూపరింటెండింగ్ ఇంజనీర్.

కన్స్ట్రక్షన్ సర్కిల్-2, ఎన్. ఎస్. డామ్.

దక్షిణ రైల్వే

రైళ్ళ రాకపోకలలో మార్పు

1961 నవంబరు 11 వ తేదీ నుండి దక్షిణరైల్వేమీద కొన్ని రైళ్ల రాకపోకలవేళలలో మార్పు క్రింద వివరించిన ప్రకారం మార్పులు చేయబడును.

రైలు నెం.	వివరములు	బయలుదేరు స్టేషను	వేళ Kగం॥ ని॥	చేరుకొను స్టేషన్	వేళ Kగం॥ ని॥
	బ్రాడ్ గేజి				
నెం.534	మంగళూరు-కన్నమూరు పాసింజరు	మంగళూరు	05-20	కన్నమూరు	10-20
	మీటర్ గేజి				
నెం.107	మద్రాసు-ధనుస్కోడి పాసింజరు	మద్రాసు ఎగ్మూరు	09-50	ధనుస్కోడి	06-30
నెం.108	ధనుష్కోడి-మద్రాసు పాసింజరు	ధనుష్కోడి	19-00	ఎగ్మూరు	16-05
	(ఇది ధనుష్కోడి పయర్‌కు వెళ్లదు)				
నెం.133	తిండివనం-తిరుచిరాపల్లి పాసింజరు	తిండివనం	08-35	తిరుచిరాపల్లి జంక్షను	20-50
నెం.864	వృద్ధాచలం-కడలూరు-పాసింజరు	వృద్ధాచలం జంక్షన్	08-55	కడలూరు జంక్షన్	10-50
నెం.863	కడలూరు-వృద్ధాచలం పాసింజరు	కడలూరు జంక్షన్	07-45	వృద్ధాచలం జంక్షన్	09-55
నెం.803	విల్లుపురం-పాండిచ్చేరి పాసింజరు	విల్లుపురం జంక్షన్	10-50	పాండిచ్చేరి	12-15
RC 219	దాల్మియాపురం-తిరుచిరాపల్లి పాసింజరు	దాల్మియాపురం	20-15	తిరుచిరాపల్లి జంక్షన్	22-10
నెం.156	విల్లుపురం - రేణిగుంట పాసింజరు	విల్లుపురం జంక్షన్	10-40	రేణిగుంట జంక్షన్	22-55
నెం.873	కాట్పాడి-విల్లుపురం పాసింజరు	కాట్పాడి జంక్షన్	06-30	విల్లుపురం జంక్షన్	12-20
నెం.785	మధురై-మానామధురై పాసింజరు	మధురై జంక్షన్	23-35	మానామధురై జంక్షన్	01-15
నెం 813	పాంబన్-రామేశ్వరం మిక్సెడ్	పాంబన్	07-10	రామేశ్వరం	07-50
నెం.186	రామేశ్వరం-మధురై పాసింజరు	రామేశ్వరం	05-55	మధురై జంక్షన్	13-00
నెం.850	రామేశ్వరం-పాంబన్ మిక్సెడ్	రామేశ్వరం	17-25	పాంబన్ జంక్షన్	18-05
నెం.784	మానామధురై-మధురై పాసింజరు	మానామధురై జంక్షన్	00-10	మధురై జంక్షన్	01-45
నెం.878	ధనుష్కోడి-పాంబన్ పాసెంజర్	ధనుష్కోడి	05-10	పాంబన్ జంక్షన్	06-15
నెం.688	ధనుష్కోడి-ముండపం మిక్సెడ్	ధనుష్కోడి	17-00	ముండపం	19-10
నెం.621	తిరుచిరాపల్లి-మనపారై పాసింజరు	తిరుచిరాపల్లి జంక్షన్	20-25	మనపారై	22-15
	సబర్బన్ సర్వీసు				
నెం.616	తాంబరం-మద్రాసు బీచి పాసింజరు	తాంబరం	08-57	మద్రాసు బీచి	09-42
నెం.646	కంజీవరం-మద్రాసు బీచిపాసింజరు	తాంబరం ,,	రాక 09-09 పోక 09-10	మద్రాసు బీచి	09-55

తాంబరం - మద్రాసు బీచి మధ్యనడిచే పాసింజర్లు ఎలెక్ట్రిక్ రైలుబండ్లు నెం ఇ 54, ఇ 56, ఇ 58 వేళలకూడా కొద్దిగా మార్పు చేయబడినవి.

నే 11-11-61 ది నుండి మరల ప్రకటించే వరకు నెం. 619, 620 తాంబరం-చెంగల్పట్టు పాసింజరు బండ్లు రద్దుచేయబడును. రైళ్ళ రాకపోకలవేళల పూర్తి వివరములకు, ఆయా స్టేషన్ సూపర్లను అడిగి తెలుసుకొనవచ్చును.

మద్రాసు3-. 31-10-61.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

హిందీ శిక్షక్ ట్రైనింగు కాలేజి

నరసాపురం, ప॥ గో॥ జిల్లా

హిందీ విద్వాన్ శిక్షక్ ట్రైనింగు ఎడుపబడుచున్నది. సీట్లు కొద్దిగ ఉన్నవి. విశారద, భూషణకూడ శిక్షణ యివ్వబడును. అప్లికేషన్లకు ఆఖరు తేదీ: 10-11-61. వివరములకు:-

(సం) గురుజు వీరరాఘవరావు

అధ్యక్షులు.

తిరుపతి కాటన్ మిల్సు లిమిటెడ్

పి. బి. నెం. 1269. మద్రాసు-1.

సవరణ నోటీసు

ఆంధ్రపత్రిక 1-11-61వ తేదీలో 2 వ పేజీ 1వ కాలంలో పై కంపెనీవారి ప్రకటనలో ఎక్స్ ఆఫిషియో డైరెక్టరుగారిపేరు పి. నాగరాజశాస్త్రి అని పొరబాటున ప్రకటింపబడినది, పి. "నటరాజశాస్త్రి" అని సవరించి చదువుకొన గోరడమైనది.

కనబడుటలేదు

కొండమ్మ అనుబాలిక 13-10-61 తేదీనుండి తిరుపతి కొండమీద కనుబడక పోయినది. వయస్సు 9 సం॥. ఎరుపు రంగు. గుండ్రనిముఖం, బోడిగుండు. ఆచూకీ తెలిపినవారికి బహుమతి యివ్వబడును. గండికోట కొండయ్య, పురఫ్ బుడ్డయ్య, ఓబులవారిపల్లి, రాజంపేట తాలూకా, కడపజిల్లా.

కర్నూల్ బ్లాక్ పంచాయితి సమితి, కర్నూలు.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, కర్నూలు పంచాయితి సమితిలోని యీ దిగువ కనబరచిన పనులు చేయుటకు దిగువ కనబరచిన మేరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండరు ఫారము సప్లయి చేయుటకు ఆఖరు తేది 12, 14 నవంబరు 61
2. టెండరు ఫారములు పంచాయితి సమితినందు తీసుకొనుటకు ఆఖరు తేది 15-11-61 సా॥ 4-00.
3. టెండర్లు తెరచు తేది: 15-11-61 సా॥ 4-30.
4. టెండరు ఫారము ఖరీదు రు. 2-04. సేల్సుటాక్సుతోసహా (రెండు రూపాయల నాలుగు నయా పైసల్సు)

కర్నూలు బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరుగార్కి, మణియార్డరుద్వారా గాని పంచాయితీ సమితి ఆఫీసునందుగాని చెల్లించి, రసీదును అప్లికేషనుతో జతపరచి పంపవలెను. ఇతర వివరములు ఆఫీసువేళలందు తెలిసికొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ప్రథమ ధరావత్తు
1.	సన్నూరు తిడకనపల్లి రోడ్డు 2/4 టు 5/0 రిపేరి చేయుట	రు. 300-00
2.	కర్నూలు సమితిలోని గార్లేయపుర గ్రామము నందు 5000 గాలనుల నిల్వ చేయగలుగు R.C.C. Elevated రిజర్వయిరు (20'-0" ఎత్తుతయారుచేయుట	250-00

బ్లాక్ డెవలప్ మెంటుఆఫీసరు, కర్నూలు

నోటిఫికేషను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు తమ ఆర్డరు ఎంఎస్. నెం. 2420 హెల్సు తేదీ 9-8-61 ద్వారా ఆయుర్వేద బోర్డు వారిని, 1956 అంధ్రచట్టము XXII, సెక్షన్ 27(1)(C) ప్రకారం తాత్కాలికముగా రిజిస్టరు చేసికొన్న (ఆయుర్వేద, యూనాని, సిద్ధ, ప్రాకృతి) మెడికల్ ప్రాక్టీషనర్లకు పరీక్షలు జరుపుటకు అనుమతి యిచ్చియున్నామని యీ ప్రకటనద్వారా తెలుపడమైనది. ఈ పరీక్షలు, యీ క్రింద తెలిపినట్లు ఆరు పరీక్షాపత్రములు కలిగి, రెండు దినములు జరుపబడును.

సబ్జెక్టు	కాలం గం॥	మా ర్కులు
1. భండమెంటల్ థియరీస్	1½	50
2. స్వాస్థవిజ్ఞానం (హైజీన్, రూరల్ శానిటేషన్)	1½	50
3. రోగ విజ్ఞానం (డైయాగ్నోసిస్ & రూరల్ శానిటేషన్)	3	100
4. ద్రవ్య విజ్ఞానము (మెటీరియా మెడికా)	3	100
5. ప్రసూతి విజ్ఞానము, శిశుపోషణ (మెటర్నిటీ & చైల్డ్ వెల్ ఫేర్)	1½	50
6. ప్రతిపత్తి విజ్ఞానం (ఫస్ట్ ఎయిడ్ అండ్ మైనరీ సర్జరీ)	1½	50

పై పరీక్షలు 1962 జనవరి మొదటి వారములో జరుగుపబడవచ్చును. కొనీ సరియైన తేదీలు వేళలు తరువాత ప్రకటింపబడును.

ఈ పరీక్షలకు, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, అనంతపూరు, యీ నాలుగు సెంటర్లుగా వుండగలవు. అన్ని సబ్జెక్టులకు కలిపి రు. 12/- లున్నూ, ఒక టికి రు 5లున్నూ, కాని మొత్తముపై రు. 12 కు మించకను పరీక్షలు జరుగుచు వుండగలదు. పరీక్షలకు లేటుఫీజు లేక దరఖాస్తు చేయుటకు ఆఖరు తేది 15 నవంబరు 1961. లేటు ఫీజు రు. 1-00 చెల్లించుచూ, 30 నవంబరు 1961 వరకు దరఖాస్తు పంపవచ్చును.

అభ్యర్థులు వెంటనే దరఖాస్తుఫారములకు రిజిస్ట్రారు బోర్డు ఫార్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, మోతీగల్లి, హైదరాబాద్-2 వారికి వ్రాసి పొందవలెను. నిర్ణయించి ఫారమును లేఖ చేసికూడా దరఖాస్తుద్వారా ఉపయోగింపవచ్చును.

టి. శ్రీనివాసరావు, రిజిస్ట్రారు.

నగరంలో అఖిల ప్రదర్శనం

మద్రాస్, అక్టోబరు 31 : అఖిలభారత చేతి పరిశ్రమల మండలి తాలూకు సంచార ప్రదర్శన విభాగమువారు ఇక్కడ మ్యూజియములోని శతవార్షికోత్సవ మందిరంలో అఖిల ప్రదర్శనమును ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రదర్శనము నవంబరు 1వ తేదీ సా. 6 గంటలకు ప్రారంభమై నవంబరు 5 వరకు ఉంటుంది. రోజూ మధ్యాహ్నం 3 గంటలు రాత్రి 8 గంటల మధ్య ఈ ప్రదర్శనమును పౌరులు చూడవచ్చు.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు.	జిల్లా.
గుడ్లవల్లేరు	కృష్ణా
ఫిరంగిపురం	గుంటూరు
పిఠాపురం	,,

మేనేజరు.

ఆంధ్రపత్రిక.

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవిన్యూ

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటులో రు. 210-10-290-15-320-ఇబి-15-425-ఇబి-15-485, జీతము స్కేలులో సుమారు 100నుండి అభ్యర్థులను ఇన్‌స్పెక్టర్లుగా నియమించుటకై డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (ఇన్‌కంటాక్సు) వారు 1962 ఫిబ్రవరి 8, 9 తేదీలలో (తాత్కాలికంగా నిర్ణయింపబడిన తేదీలు) అలహాబాదు, బెంగుళూరు, భోపాల్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, కట్టక్, ఢిల్లీ, ఎర్నాకులం, గౌహతి, హైదరాబాద్, జైపూరు, లఖ్నో, మద్రాసు, నాగపూరు, పాటియాల, పాట్నా, పూనా, జమ్ము నగరములందు పోటీ పరీక్షలు జరిపెదరు. పై 100 ఖాళీలలో 13 ఖాళీలు షెడ్యూల్డు కులములకిన్ని, 5 షెడ్యూల్డు తెగలవారికిన్ని కేటాయింపబడినవి. పై పరీక్షా కేంద్రములను డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (ఇన్‌కంటాక్సు) వారి యిచ్ఛ మేరకు మార్పులు చేయబడవచ్చును.

పరీక్షా కేంద్రము నిర్ణయింపబడిన ప్రాంతమునకు చెందిన ఇన్‌కంటాక్సు కమిషనరునకు, నిర్ణయించిన ఫారములో అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపవలెను. ఈ దరఖాస్తులు ఇన్‌కంటాక్సు కమిషనరు వారికి 30 నవంబరు 1961 తేదీకి ముందుగా చేరవలెను. దరఖాస్తు ఫారములు, పరీక్షా నిబంధనలు కావలసినవారు, ఇన్‌కంటాక్సు కమిషనరును రు. 1/- చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము, సదరు ఇన్‌కంటాక్సు ఆఫీసరుగారి ప్రధాన కార్యాలయస్థానమునందలి యే పోస్టాఫీసులోగాని చెల్లించునట్లు పొందిన క్రాస్‌డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరు రూపములో చెల్లించవలెను. సదరు పోస్టల్ ఆర్డరు మీద దానిని జారీచేయు పోస్టుమాస్టరుగారి సంతకము, జారీచేయు పోస్టాఫీసుముద్ర స్పష్టముగా నుండవలెను. దరఖాస్తు ఫారములకు వ్రాసుకొను అభ్యర్థులు, తమ అడ్రసుగల స్టాంప్‌డ్ కవరుకూడా పంపగోరడమైనది.

3. ఈ పరీక్షకు 1961 జూలై 1వ తేదీనాటికి 19 యేండ్లు గలిగిన, 23 యేండ్లు నిండని ఇంటర్మీడియెట్/సీనియర్ కేంబ్రిడ్జి/హైయ్యర్ సెకండరీ సర్టిఫికేటు లేక ఇందుకు సమానమైన అర్హతలు ఫస్ట్ లేక హైయ్యర్ సెకండరీ క్లాస్సందు ఉత్తీర్ణులై యున్న భారతీయులు లేక నిబంధనల ప్రకారం యితర విధములైన అర్హతలుగల వారందరు హాజరుకావచ్చును.

షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు హెచ్చు వయోపరిమితి అయిదు యేండ్లకు హెచ్చించబడును. పాకిస్థాన్ నిష్క్రమించిన కొందరికులకు మూడు యేండ్ల వరకు, సిలోను కొందరికులైన షెడ్యూల్డు కులములు/తెగలవారికి యొనిమిదియేండ్ల వరకు, ఫ్రెంచిభాషద్వారా విద్య నభ్యసించిన లోగడ ఫ్రెంచి స్థానములోని వారికి అయిదు యేండ్ల వరకు, అండమాన్, నికోబార్ దీవుల నివాసస్థులకు నాలుగు యేండ్ల వరకు డిపార్టుమెంటు యింగుకు సంబంధించిన రోల్సునందు తెలిపినట్లు క్రూషియల్ తేదీనాటికి రెండుయేండ్ల సర్వీసు పూర్తి చేసిన డిపార్టుమెంటు అభ్యర్థులకు 30 యేండ్ల వరకు వయోపరిమితి పెంచబడును.

4. పరీక్షలో జనరల్ ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జి మరియు అరిథ్‌మెటిక్ అనే మూడు సబ్జక్టులలో వ్రాత పరీక్షలున్నూ, వీనిలో డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (ఇన్‌కంటాక్సు) వారు నిర్ణయించిన కనీసశాతం మార్కులు పొందిన వారితో ఇంటర్వ్యూలున్నూ జరుపబడును.

5. దరఖాస్తుఫారమునకు చెల్లించిన రు. 1/-తో కూడా పరీక్షకు నిజముగా హాజరైనవి ప్రతి అభ్యర్థియు రు. 6-50 న॥పై॥లు (షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులు 87 న. పై. లు) చెల్లించవలెను. ఈ సొమ్ము కూడా పై 2వ ప్యారగ్రాఫ్‌లో తెలిపిన విధముగా పోస్టల్ ఆర్డరురూపముగా చెల్లించవలెను. పరీక్షకుహాజరగుటకు గాని, ఇంటర్వ్యూకు గాని రెట్టి ప్రయాణఖర్చులు యివ్వబడవు. పరీక్షకు సంబంధించిన ఉత్తరాలన్నియు ఆయా ఇన్‌కంటాక్సు కమిషనరువారికి వ్రాసి తెలిసికొనవలెను.

DA-1374(1)/61

శ్రీరంగం

పశ్చిమ మండలం జట్టుకు కంట్రాక్టర్ నాయకత్వం

బొంబాయి జటులో దేశాయ్ మినహాయింపు

అహమ్మదాబాద్, నవంబర్ 1:

పశ్చిమమండలం-ఎస్. సి. సి. (ఇంగ్లండు క్రికెట్) జట్లకు మూడవ తేదీనుంచి మూడురోజులపాటు యిక్కడ క్రికెట్ పోటీ జరుగనున్నది. పశ్చిమ మండలం జట్టుకు భారత టెస్టు కెప్టెన్ శ్రీ నారీ కంట్రాక్టర్ నాయకత్వం వహిస్తారు.

పూనాలో విశ్వవిద్యాలయాల జట్టుతో పోటీ ముగిసిన పిమ్మట అచ్చట నుంచి ఎలక్ట్రిక్ క్రేయిన్‌లో 17 మంది సభ్యులకల ఇంగ్లండు జట్టు బొంబాయి వచ్చింది. గుజరాత్ మెయిల్‌లో బొంబాయినుంచి వారు పయనమైనారు.

ఇంగ్లండు జటు నాయకుడు శ్రీ డెక్స్టరీ బొంబాయిలో విలేకరులతో ముచ్చటిస్తూ పూనాలో ఆట ఆనందంగా వుందని, విశ్వవిద్యాలయ జట్టు బాగా ఆడిందని అన్నారు.

అహమ్మదాబాద్‌లో పోటీకి మీ టీమును ఎన్నుకొన్నారు? అని అడుగగా రెండవ తేదీన ఎన్నుకొంటానని జవాబిచ్చారు.

పూనా పోటీలో ఆటస్థలంలోని, అవలా హోస్టళ్లతో క్రికెట్ అభిమానులను నవ్వించి కల్పించిన కన్ బారింగ్టన్ పూనానుంచి బొంబాయి వచ్చేటప్పుడు ఎలక్ట్రిక్ రైలు ఇంజన్‌లోవుండి కొంతసేపు డ్రైవర్ సలహాలపై బండి నడిపాడుకూడా.

శ్రీ బారింగ్టన్ వస్తుతః శిక్షణపొందిన టెక్నీషియన్. అదే ఇంజనులో జయోఫ్ పుల్లార్, చందూ బోర్డేకూడా ప్రయాణంచేశారు.

బొంబాయి క్రికెట్ జట్టు ఎన్నిక

దేశాయ్‌కి విశ్రాంతి

బొంబాయి, నవంబర్ 1: ఎడవ తేదీ నుంచి బొంబాయిలోని బ్రాబర్న్ స్టేడియమ్‌లో రంజీ ట్రోఫీ ప్రస్తుత ఛాంపియనులైన బొంబాయికి, ఎమ్. సి. సి జట్టుకు మూడురోజుల మ్యాచి జరుగుతుంది. బొంబాయిజట్టు ఎన్నుకోబడింది. మొదటి టెస్టుముందు విశ్రాంతి కోసం భారత ఫాస్ట్ బౌలర్ శ్రీ రమాకాంత్ దేశాయ్‌ను బొంబాయి జట్టులోకి తీసుకోలేదు.

బొంబాయి జట్టు వివరం:

పి. ఆర్. ఉమ్రిగార్, ఇంజినీర్ (వికెట్ కీపర్), ఎమ్. ఎల్. ఆప్టే, ఎస్. జి. అధికారి, డి. ఎన్. సర్దేశాయి, ఆర్. జి. సమ్కార్ని, జి. ఎస్. రామచంద్, హెచ్. డి. అమ్రోటివాలా, ఎస్. జె. దివాద్కర్, బి. పి. గుప్తె, కె. ఎస్. పాయ్.

రిజర్వులు: వాడెకర్ షిరోఫ్కర్, డి. డి. దివాద్కర్.

తిరువూరులో చెడుగుడు పోటీలు

తిరువూరు, నవంబరు 1: నవంబరు 17నుండి యిక్కడ ఆంధ్రకేసరి స్మారక అఖిలభారత చెడుగుడు పోటీ పందెములు జరుగుతవి. వాటిలో పాల్గొనుటేములవారు ది 10-11-61 తేదీలోగా అప్లికేషనులు కమిటీవారికి పంపవలెను. ప్రవేశరుసుము క్రింద పురుషులు టీములు రు 12-00 లు, స్త్రీల టీములు రు 6-00 లు అప్లికేషను తోపాటు పంపవలెను. సెమీ ఫైనల్సునుండి లీగ్ అవుట్ చేసిన మీద పోటీలు జరుగుతవి. ప్రత్యేక నైపుణ్యము చూపిన టీములకు - బంగారు పతకములు యివ్వబడునని కార్యదర్శి కోరుకొండ రామనాగేశ్వరరావు తెల్పుతున్నారు.

కర్నూలు జిల్లా ఆటల పోటీలు

ఆత్మకూరులో నిర్వహణ: కర్నూలు జట్ల విజయం

ఆత్మకూరు, నవంబర్ 1: కర్నూలు జిల్లా క్రీడోత్సవాలు ఆత్మకూరులో అక్టోబరు 21 నుంచి 25 వ తేదీ వరకు జరిగినవి. యంగ్ మెన్స్ అసోసియేషన్ దీనిని నిర్వహించింది.

విజేతల వివరమిది: ఫుట్ బాల్: కర్నూలు ఫుట్ బాల్ అసోసియేషన్.

వాలీబాల్: ఆరుగురు-బనగానపల్లి; ఇద్దరు-బనగానపల్లి.

బాడ్మింటన్: ఐదుగురు- ఎస్. వి. ఆర్. టీము కర్నూలు; ఇద్దరు ఎస్. వి. ఆర్. టీము కర్నూలు.

టెన్నికాయిట్: డబుల్స్-స్వామి, సోమన్న (ఆత్మకూరు).

భువనగిరి తాలూకాలోని మూడు గ్రామాలు

ఎక్సయిజు పరిపాలనకొరకు మేడిచర్లతాలూకాకు బదిలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 1: ఇంతకు ముందు భువనగిరి తాలూకాలోవున్న ఉడ్డెమర్రి, పొడుచింతలపల్లి, పెద్ద లక్ష్మీపురం అనే మూడుగ్రామాలను రెవిన్యూ పరిపాలన సౌకర్యార్థం ఇదివరకే హైదరాబాదు జిల్లాలోని మేడిచర్ల తాలూకాలో చేర్చారు. ఇప్పుడు ఎక్సైజు సౌకర్యంకొరకు పమీర్ పేట (మేడిచర్ల తాలూకా) ఎక్సైజులోకంజీలో చేర్చారు.

రాయలసీమ ప్రాంతాల్లో ఇంకా క్షామపరిస్థితి

ముఖ్యమంత్రి వెల్లడి: అవసరమైనంతకాలం ప్రజకు పని కల్పించగలమని హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబర్ 1:

రాయలసీమజిల్లాలలోని అత్యధిక ప్రాంతాలలో పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ వెల్లడించారు.

గుత్తి, గుంతకల్ ఉరవకొండ, కళ్యాణదుర్గం, అనంతపూర్ సహా రాయల సీమలోని అనేక ప్రాంతాలలో పర్యటించి హైదరాబాద్‌కు నేటి ఉదయం తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి ప్రతికలవారితో మాట్లాడుతూ అక్కడి ప్రజలు చాల కష్టపడుతూండటం తాము చూశామని అన్నారు.

కష్టాలలోఉన్న ప్రజలకు సహాయపడటం కొరకు ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నదనీ, సహాయ కార్యక్రమంగా ప్రజలకు పని కల్పించటం జరుగుతున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఇంద్రావతి వద్ద తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణంలో దాదాపు 700 మంది పనిచేస్తుండటం తాము చూచి వచ్చామని, ఈ ప్రాంతాలవారికి మంచినీరు సరఫరా చేయటంలో కొంత ఇబ్బంది కలుగుతున్నదనీ, మంచినీటిని కళ్యాణదుర్గంనుండి లారీలలో తీసుకొని వచ్చి ప్రజల కందచేస్తున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు. అయితే ఇటీవలి వర్షాలవల్ల మంచినీటి సమస్య కొంత వరకూ పరిష్కారం అయిందని కూడా ముఖ్యమంత్రి చెల్లిడించారు.

ప్రజలకు ఆహార ధాన్యాల సరఫరా జరుగుతున్నదనీ, ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం చౌక ధర డిపోలు కూడా ప్రారంభించారనీ ముఖ్య మంత్రి వివరించారు. ప్రతివారికీ పని కల్పించటం జరిగిందనీ, ప్రజలు పనిచేయటానికి ఇష్టపడినంత కాలమూ పని కల్పించబడుతుందనీ ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే సంవత్సరం జూన్ మాసంవరకు కూడా పని కల్పించవచ్చునని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు. ప్రజలు తమ తమ గ్రామాలకు వెళ్ళి తలుచుకుంటే ప్రభుత్వంవారికి అన్ని సదుపాయాలూ సమకూర్చగలదని ఆయన చెల్లడించారు.

ప్రజల ఇబ్బందులు తొలగించే సందర్భాలలో డబ్బుకోసం చూసుకోరాదని ముఖ్యమంత్రి సంజీవయ్య అభిప్రాయపడ్డారు. పనిచేసే స్థలాలకు ప్రజలను లారీలలో తీసుకొని వెళ్ళటం జరుగుతున్నదనీ, ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి పూర్తిగా తెలుసుననీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య విలేకరులతో అన్నారు.

దృశ్య విద్యామండలిలో ప్రాథమికోపాధ్యాయులకు ప్రాతినిధ్యం

హైదరాబాదు, అక్టోబరు 30 : భారత ప్రభుత్వమువారి దృశ్య విద్యా మండలిలో అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్యకు ప్రాతినిధ్యము ఇచ్చారని ఈ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విభాగము ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. డేవిడ్ ప్రకటించారు.

నెహ్రూకు అమెరికాలో స్వాగత సన్నాహాలు

చారిత్రాత్మక ప్రాధాన్యత గుర్తింపచేసే భారీ ఏర్పాట్లు

న్యూయార్కు, నవంబరు 1: ప్రధాని నెహ్రూ నవంబరు 6 వ తేదీన ఇక్కడికి వచ్చినప్పుడు బ్రహ్మాండమైన స్వాగతసత్కారాలు ఇవ్వటానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

ప్రజాస్వామ్యపు మనుగడకు భారతి, అమెరికాల స్నేహం అత్యంత ప్రధానమైనదనే విషయం అమెరికను ప్రజలచే గుర్తింపచేయటానికి నెహ్రూ ఆగమన సందర్భంలో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీ నెహ్రూ అమెరికాలో రెండ్రోజులపాటు ఉంటారు.

శ్రీ నెహ్రూ ఇంతకుముందు మూడు పర్యాయాలు అమెరికా వెళ్ళారు. అధ్యక్షుడు ట్రూమన్ హయాంలో ఒకసారి శ్రీ ఐసెన్‌హోవర్ అతిథిగా ఒకసారి, ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించటానికి ఒకసారి శ్రీ నెహ్రూ అమెరికా సందర్శించారు. అయితే ప్రస్తుత పర్యటనను అంతకంటే ప్రధానమైనదిగా భావిస్తున్నారు. ప్రపంచంలోని మహాశక్తివంతమైన ప్రజాస్వామ్యదేశాల భవిష్యత్సంబంధాలు అమెరికాలో శ్రీ నెహ్రూ జరుపబోయే చర్చలపైనే ఆధారపడి ఉంటాయి.

జెల్ గ్రేడ్ సమావేశంతరువాత అమెరికా ప్రజలు తటస్థ రాజ్యాల ఎడల అంతగా స్నేహభావంతో లేరనేది వాస్తవం. ప్రస్తుతం సమితిలో జరుగుతున్న చర్చల ధోరణికూడ ఇందుకు దోహదం చేసింది. ఆయనప్పటికీ ప్రధాని నెహ్రూ ప్రస్తుత పర్యటనకుగల చారిత్రాత్మక ప్రాధాన్యతను అమెరికన్ పౌరులచే గుర్తింపచేయవచ్చునని అనుకుంటున్నారు.

అధ్యక్షుడు కెనెడీ 'నూతనా దర్శ' ప్రభుత్వం ఏర్పడినప్పటినుండీ అమెరికాకు వచ్చిన ఏ విదేశీ రాజకీయవేత్తకూ ఏర్పాటుచేయనన్ని బహిరంగ ప్రసంగాలను ప్రధాని నెహ్రూకు ఏర్పాటుచేశారు.

న్యూపోర్టువద్దతొలిసమావేశం

వాషింగ్టన్, అక్టోబరు 31: అధ్యక్షులు శ్రీ కెనెడీ, భారత ప్రధాని శ్రీ నెహ్రూను న్యూపోర్టువద్ద మొదటిసారిగా కలుసుకుని మాటలాడుతారు. మొదట్లో అధ్యక్షుని వేసవి భవనంలో- హయానిస్ పోర్టువద్ద ప్రథమ సమావేశం జరుగుతుందని ప్రకటించారు. కాని ఇప్పుడు మార్పు చేసినట్లు వైట్ హౌస్ ప్రకటించింది.

శ్రీ నెహ్రూ నవంబరు 6 న న్యూయార్కువస్తారు. మరునాడు విమానంలో న్యూపోర్టుకు వెడతారు. శ్రీ కెనెడీతో విందారగించి ఆసాయింత్రం ఉభయులు ఇక్కడకువస్తారు. వైట్ హౌసులో చర్చలు సాగిస్తారు.

స్కందషష్ఠి ఉత్సవం

మదరాసు, నవంబరు 1: పాతచాకలిపేట బసవయ్యవీధిలో శ్రీ కిపిలివినాయకదేవస్థానములో శ్రీ శివసుబ్రహ్మణ్య స్వాములవారికి నవంబరు 8 నుండి 13 వ తేదీవరకు సా॥ 6 గంటలనుండి రాత్రి 9 వరకు ఆరాధన, లక్షార్చన జరుగుతుంది.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, నవంబర్ 2:

నవరసు (8 గ్రాములు)	రు. 98.00
మైసూరు బంగారం (10 గ్రాములు

మోటారు బండ్లపై తీవ్రమైన అదుపు ఆజ్ఞలు అవసరం

రాష్ట్ర రవాణా అధికార్ల ప్రథమ సమావేశంలో రవాణామంత్రి హెచ్చరిక

వచ్చే ఏప్రిల్ నుండి 'సింగిల్ పాయింట్' పన్ను అమలుకు మద్రాసు అంగీకరించినట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 31: ప్రజాక్షేయస్సు దృష్ట్యా, రోడ్ల మీద తిరిగే బండ్లను చట్ట నిబంధనలప్రకారం ఖచ్చితంగా అదుపాజ్ఞలలో వుంచి కట్టిగా అజ్మాయిషీ చేయాలని రవాణా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు నేడిచ్చట రవాణా శాఖ అధికారులను హెచ్చరించారు.

రాష్ట్రంలోని 20 జిల్లాల రవాణా అధికారుల సమావేశానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, రవాణాశాఖ అధికారులకు, పోలీసుశాఖకు మధ్య సన్నిహితసంబంధాలు పెంపొందాలన్నారు. ట్రాక్టీలకు పర్మిట్లు ఇవ్వడంలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలంటూ, ప్రయివేటు కార్లను చట్ట విరుద్ధంగా టాక్సీలుగా వినియోగించడాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు.

ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షత వహించారు. రవాణా కమిషనర్ శ్రీ బి. బసవరావు, రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ భగవాన్‌దాస్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి శ్రీ పట్టాభి రామారావు తన ప్రసంగంలో రవాణా పరిశ్రమ అభివృద్ధి వల్ల, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడగలదని, రాష్ట్ర ప్రభుత్వానికి అయిదుకోట్లకుపైగా ఆదాయం కూడా రాగలదన్నారు. రవాణాశాఖ గతంలో పటిష్టతగావుందని, ఇప్పుడు కొత్త అవకాశాలు, దక్షత చూపినవారికి ప్రమోషన్ అవకాశాలు వచ్చినందున ఇక్కడ ఈ శాఖ చక్కగా పనిచేయవచ్చునని వివరించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రసంగిస్తూ, మోటారుబండ్లచట్టంలో ప్రత్యేకంగావున్న నిబంధనలను ఉదాహరిస్తూ, ప్రజలకు మంచి ప్రయాణ సౌకర్యాలు కలిగించడంలో అధికారులందరూ కలిసి కృషిచేయాలన్నారు. రవాణాశాఖ అనేది కేవలం "క్లర్క్ ఇన్‌స్పెక్టర్" శాఖ మాత్రమే కాదని, అదొక జాతీయ నిర్మాణశాఖ, రెవెన్యూ తెచ్చే శాఖగా మార్పు పొందిందని అన్నారు.

రవాణా కమీషనర్ శ్రీ బసవరాజు ప్రసంగిస్తూ, లైసెన్సులు ఇవ్వడంలోను, మోటారు బండ్లకు తనిఖీ చేయడంలోను, రవాణాను అదుపు చేయడంలోను అధికారులు చూపవలసిన శ్రద్ధను వివరించారు. పరీక్షలన్నీ జరిపిన తర్వాతే డ్రయివరులైసెన్సులు ఇవ్వాలన్నారు. లారీలను వేగంగా నడిపినందుకు పర్మిట్లు రద్దుచేసి, యజమానులను శిక్షించడంకంటె, లైసెన్సులు రద్దుచేసి డ్రయివర్లను శిక్షించాలని సూచించారు. బండ్లను కూడా జాగ్రత్తగా తనిఖీ చేయాలని, రవాణారీ ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు అవసరమన్నారు. డ్రయివర్లను విద్యావంతులుగాచేసి, ఇతర బండ్లకు వెంటనే "సైడు" ఇచ్చే అలవాటు చేయాలన్నారు.

రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బసవరాజు ప్రసంగిస్తూ, రవాణా అవసరాలు తెలుసుకొనడానికి సర్వే జరగాలన్నారు. అధికారులు తరచుగా సమావేశమై చర్చలు జరపడం, సర్వత్రా ఒకే రకమైన నిబంధనలు అమలు జరపడం వంటివి కూడా అవసరమన్నారు. రోడ్డు మంచి స్థితిలో వుండడాన్నిబట్టి రవాణా స్థితి మెరుగుపడగలదని చెప్పారు.

లారీ పర్మిట్లు

రాష్ట్రంఅంతటా తిరగడానికి వినియోగపడే లారీ పర్మిట్లు ఇవ్వడం సాధ్యపడదని, రోడ్లు ఇప్పటికే అధ్వాన్న పరిస్థితిలో వున్నందున, ఈ పర్మిట్లు ఇస్తే పరిస్థితి మరీ విషమించగలదని రవాణా మంత్రి శ్రీ పట్టాభిరామారావు కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘానికి స్పష్టం చేశారు. పోలీసుల నుంచి లైసెన్సులుఇచ్చే అధికారులనుంచి చిక్కులు రాకుండా వుండాలంటే, రవాణా నిబంధన లన్నింటిని పూర్తిగా పరిశీలించాలని కూడా కోరారు.

కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం తరపున శ్రీ జి. ఎస్. సూర్యనారాయణ నేటి సాయంకాలం మంత్రికి స్వాగతంచెప్పి, తమ నివేదికను మంత్రికి చదివి వినిపించారు.

ఈ నివేదికకు మంత్రి శ్రీ పట్టాభి రామారావు సమాధానం చెబుతూ, లోపాలు వున్న బండ్లకు లైసెన్సులు పొందడం వగైరాలలో చిన్న ఆఫీసర్లతో వర్తుబాటు చేసుకొనడం యజమానులకు తగదన్నారు. రాత్రిపూట లారీలు చాలావేగంగా తోలుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నవని, ఇది ప్రజలకు భయం కలిగిస్తున్నదంటూ, రోడ్డుమీద "సైడు" ఇవ్వకపోవడమనేది తాను కూడా అనుభవించినట్టుగా చెప్పారు. లైసెన్సులువున్న డ్రయివర్లనే నియమించాలని, బండ్లను రోజూ తనిఖీ చేయించి, సరైన స్థితిలో వుంచాలని కూడా కోరారు. లారీల రవాణాకు చట్టబద్ధంగావున్న నిబంధనల పరిశీలన జరుగుతుందని అంటూ, రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి పరిగాలేదన్నారు. రహదార్ల అభివృద్ధికి తమధ్యనే రవాణా, రహదార్లశాఖవారు తగు నిర్ణయం చేశారని చెప్పారు.

"సింగిల్ పాయింట్" అమ్మకం పన్నుగురించి మంత్రి ప్రసంగిస్తూ, మద్రాసు రాష్ట్రం మినహా అందరూ దీనిని అమలు పరచడానికి అంగీకరించారు. కాని వచ్చే ఏడాది నుంచి అక్కడా ఆచరణలోకి వస్తుందని, ఈ ఏడాదినుంచే అమలును ఆంధ్రప్రదేశ్ కోరుతున్నదని వివరించారు.

లారీ యజమానులు స్వయంగా ఆర్థిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తన శక్తికొంది సహాయపడగలనని చెప్పారు. కష్టాలు, చిక్కులు తప్పించుకొనడానికి గాను లంచాలు వగైరాలు ఇవ్వరాదని, ప్రతిష్టతో, ఆత్మగౌరవంతో అధికారులు వ్యవహరించాలని లారీ యజమానులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఇర్విన్ హాస్పిటల్ ఆవరణలో గోవిందవల్లభపంత్ హాస్పిటల్‌కు శంకుస్థాపనచేశారు.

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదంచేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు. వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షలరూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాలపానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్ననిధి సేకరణ కృషిని విదితరణశీలురైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

నేటి విరాళాలు

మద్రాసు, నవంబరు 2: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ఎం. ఎల్. ఎ; టి. జోగులాంబ (కలిసి), హైదరాబాదు	50-00
తుమ్మపాల చక్కెరఫాక్టరీ కార్మిక యూనియన్, తుమ్మపాల, అనకాపల్లి	25-00
పల్లా వెంకటరమణయ్య, హెల్త్ అసిస్టెంట్	8-00
సాధిరాజు వెంకటాచలం	2-00
భీమసేన నాయక్, సిల్క్ క్లాత్ మర్చెంట్	1-06
భాగవతుల శేషారావు	1-00
శ్రీమతి పి. సీతాదేవి, రాయపేట మద్రాసు	10-00
వి. లక్ష్మీనారాయణ గాంధినగర్, మద్రాసు	2-00
కె. జె. నాయక్ కస్తూరిబాయ్ నగర్, మద్రాసు	2-00
నేడు మనియార్డర్ల ద్వారా అందిన మొత్తం	159-55
(వివరాలు రేపు ప్రకటించబడును.)	
నేటి మొత్తం	318-62
పాత మొత్తం	69,823-83
వెరశి	70,142-45

నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 1వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన రు 61-17 లకు వివరాలు.

బలుసుపాడు (గ్రామం: జి. వీరయ్య, ఉప్పల లక్ష్మయ్య, పిట్టల లక్ష్మయ్య, నూరి అచ్చయ్య, కంచారం పుల్లయ్య, ఏర్లపేచ్చయ్య, అమ్మనబోయిన పేరయ్య ఉప్పలోళ్ల కొండయ్య, బాలతోటి ఆంథోని (కలిసి) 20-00

ఎ. కృపారావు (అడ్రసు స్పష్టంగాలేదు) 10-00

చాలువాది సుబ్బరాయుడు క్లాత్ మర్చెంట్ చీ కురి 5-14

జె. బాలస్వామి, సూపర్ వైజర్, విజయపురి సౌత్ 5-00

కె. తారక బ్రహ్మన్, మోపిదేవి 5-00

అన్నంరాజు కొంతయ్య దగ్గుపాడు 2-50

కంకొ సుబ్బరాయుడు దగ్గుపాడు 2-50

వాట్యాచార్య ఎం. ఎస్. శైవ సి. ఐ. టి. నగర్-మద్రాసు 5-00

ముప్పల్ల అప్పారావు, గుంటూరు

వైద్యకళాశాల, గుంటూరు 2-03

ఎం. నారాయణచార్యులు గన్నవరం 2-00

జె. బాదప్ప, హిందూపురం 1-00

ఎం. బాలత్రిపురసుందరి, గుంటూరు 1-00

రెడ్డివారిపల్లి:—

ఎన్. రామిరెడ్డి, డి. సుబ్బారెడ్డి, టి. పార్థసారథి, టి. వరదన్న, టి. కృష్ణమూర్తి, టి. సుబ్బమ్మ, ఎ. వెంకటప్ప, ఎ. శాయమ్మ, వై. చిన్నపరెడ్డి, (కలిసి) 10-00

జి. వై. సోమయాజులు అరవది బొబ్బిలి 5-00

పి. సీతారామచంద్రమూర్తి హైదరాబాదు 5-00

టాండన్ హోటల్ (రాజోలులో) (ప్రొప్రైటరు పరూకొరంతో శ్రీ ఎన్. వి. రామశాస్త్రి (ఆంధ్రపత్రిక ప్రతినిధి) ద్వారా కృతజ్ఞతతో స్వీకరించిన విరాళాలు:—

అల్లూరు వెంకటరామరాజు (పెద్ద బాబు) రాజోలి 10-00

డా॥ బిక్కిన జానకిరామారావు, రాజోల్ 5-01

డా॥ కొమ్ముల రాజారావు, రాజోల్ 10-00

బిక్కిన గోపాల కృష్ణమూర్తి, తాటిపాక పంచాయతీ అధ్యక్షుడు 5-00

ఒక భక్తుడు 5-00

జి. జె. రావు భార్య యాడిద నాగమణి 5-00

వల్లూరి విశ్వేశ్వరరావు, హెడ్మాస్టర్, రాజోల్ 3-00

గమనిక

విరాళములు ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టివీధి, మద్రాసుకు పంపవలెను.

★

కవర్లలో డబ్బుపెట్టి పంపరాదు. అట్లా పంపడము చట్ట విరుద్ధమని గ్రహించవలెను.

కోస్తాప్రాంతాల పట్టణాల్లో సిటీబస్సు సర్వీసుల జాతీయం

ప్రభుత్వ నిర్ణయం: ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ వెల్లడి: రాజధాని ప్రభుత్వ బస్సులపై నష్టం: పాయ్ వివరణ

విజయవాడ, నవంబరు 1:

బస్సుసర్వీసులు జాతీయంచేయబడిన కోస్తా ప్రాంతాలలోని పట్టణా లన్నిటిలో 'సిటీ బస్సుసర్వీసు'లను జాతీయంచేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శ్రీ డి. బసవరాజు నేటిరాత్రి ఇక్కడ వెల్లడించారు.

రెండుదినాలు జరిగిన రాష్ట్రంలోని 'ప్రాంతీయ రవాణాశాఖాధికారుల సమావేశా'నంతరం శ్రీ బసవరాజు పత్రికా విలేఖరులతో ఇంకా యిలా అన్నారు:

"సిటీ బస్సు సర్వీసులను జాతీయం చేయడానికి యింకా టైమ్‌టేబిల్ తయారు చెయ్యలేదు. తిరిగినన్ని మోటారు బండ్లు లభ్యమవగానే అంచెల వారీగా 'సిటీ' బస్సు సర్వీసుల జాతీయం' అమలు జరుపబడుతుంది.

కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోను, గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలోను రోడ్డు రవాణా జాతీయం చేయబడింది. కాని విజయవాడ, మచిలీపట్నం, తిరితిర పట్టణాలలో 'సిటీ బస్సులు' యింకా ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యం క్రిందనే వున్నవి.

రాష్ట్రంలో 4 వేల మోటారుబండ్లు, 8 వేల లారీలు, 15 వేలు ఇతర మోటారుబండ్లు వున్నవి.

లైసెన్సులు, పర్మిట్లు జారీచేయడంలో ఆలస్యమవుతున్నదన్న ఫిర్యాదులు రాకుండా చేసేందుకుగాను లైసెన్సులు, పర్మిట్ల రుసుములను నగదు రూపంగానే ఫుచ్చుకు వేందుకు ప్రాంతీయ రవాణా అధికార్లు (ఆర్. టి. ఓ)కు అధికారమివ్వాలని సమావేశంఅభిప్రాయపడింది. లైసెన్సులు, పన్ను రశీదులు జారీచేసే విషయంలో జరిగే ఆలస్యాన్ని తగ్గించేందుకు గల మార్గాలనుగూర్చి, ఇతర పలువా విషయాలు గూర్చి సమావేశం చర్చించింది. హైవేస్ నిర్వహణ విషయం జిల్లా రవాణాశాఖాధికార్ల సమావేశాల్లో పరిశీలింపబడుతుంది. ఈ విషయంలో సూచనలు చేయడానికి ప్రజలనుకూడా ఆహ్వానిస్తారు."

శ్రీ బసవరాజు పై సమావేశానికిఅధ్యక్షత వహించారు.

రాజధాని ప్రభుత్వ బస్సులపై నష్టం

ప్రస్తుతము రాజధానిలో ప్రభుత్వం నడుపుతున్న సిటీబస్సులపై రోడ్డు రవాణాసంస్థకు నష్టము వస్తున్నదని, మఫీసిల్ బస్సులపై కొదిగామాత్రమే లాభము వస్తున్నదని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ నేడు చెప్పారని విజయవాడ 'ఆంధ్రపత్రిక' విలేఖరి వ్రాస్తున్నారు.

"తెలంగాణాలో టాక్సేషన్(పన్ను) తక్కువగా వున్నందువల్ల మఫీసిల్ బస్సులపై స్వల్పలాభమైనా వస్తున్నది. ఆంధ్రప్రాంతానికి టాక్సు పెంచితే రోడ్డు రవాణాసంస్థకు అస్వల్ప లాభాలు కూడారావు. అనంతరామకృష్ణన్ సంఘం సిఫారసులు క్రమంగా అమలు జరుపబడుతున్నవి. వచ్చే ఏడాది నెల్లూరుజిల్లా బస్సులు జాతీయం చేయబడుతవి." అని శ్రీ ఎం. పి. పాయ్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

శ్రీ పాయ్, రోడ్డురవాణా సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ భగవాన్‌దాస్ ఏలూరు, అక్కడి డిపోలను సందర్శించారు.

మోపాడు ప్రాజెక్టు

గుల్లాతీసంఘం సందర్శన

నెల్లూరు, నవంబరు 2: నిన్న మధ్యాహ్నం గుల్లాతీక మిషన్ మోపాడు ప్రాజెక్టు దగ్గరకువచ్చారు. ఈ ప్రాజెక్టు ఇక్కడికి కందమైళ్లదూరంలో వుంది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ యన్. వెంచురామానాయుడు, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ప్రత్యేకముగా గుల్లాతీసంఘానికి విజ్ఞప్తులు సమర్పించారు.

శ్రీ బి. పాపిరెడ్డి, పెద్లేటి వెంకటకృష్ణారెడ్డి, యం. యల్. సి., కనుపూర్ బ్లాక్ అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డి, ఉదయగిరి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ చెలమారెడ్డి, శ్రీ ఆర్. యల్. రెడ్డి, సింగరాజు రామకృష్ణయ్య, ఇంకా అనేకమంది విజ్ఞప్తులు సమర్పించారు. అనేకమంది జిల్లా నాయకులు, పదివేలమంది ప్రజలు చేరారు. దారిపొడుగునా గ్రామాలవారు కమిషన్ సభ్యులకు స్వాగతము చెప్పి "1951 వప్పందాన్ని తిరుగతోడటానికి వీలులేదు" అంటూ నినాదాలు చేశారు.

నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ బషీర్ అహమ్మద్ ఖాన్, నాగార్జునసాగర్ కాలవల సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ వి. సూర్యనారాయణ, ఇంజినీర్లు శ్రీయుతులు పి. రంగారెడ్డి, టి. ఎస్. ఎస్. సుబ్బారావు, శ్రీ వెంకటేశ్వరరావు, బసవపున్నయ్య నెల్లూరు జిల్లా కలెక్టరు సంఘంవెంటవుండి న్యూఢిల్లీలో పరిస్థితులను వివరము చేశారు.

మోపాడునుంచి గుల్లాతీసంఘం కనుపూరు వెళ్లారు. అక్కడ న్యాయవాదుల సంఘంతరపున శ్రీ రామారావు, పొదిలి పంచాయతీ సమితితరపున శ్రీ యం. రామిరెడ్డి, కనిగిరి పంచాయతీ తరపున శ్రీ లక్ష్మీరెడ్డి ప్రత్యేకముగా విజ్ఞప్తులు సమర్పించారు.

కత్తిపోటువలన మరణం

మద్రాస్, నవంబరు 1: చాకలిపేట, నారాయణప్పన్ శాయకన్ వీధిలో వుండే సప్పయి అనేవానిని ఎవరో కత్తితో పొడిచారు. ఆస్పత్రికి చేరుస్తూ వుండగా చనిపోయాడు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

అంతర్జాతీయ
ఫిలిం వారం
మద్రాసు
7 నవంబరు — 13 నవంబరు '61
61 నవంబరు 7 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు
శాంతి థియేటరులో
ప్రారంభోత్సవం జరుపబడును.
ఉత్సవమునకు చెందిన ఫిలిములు
న్యూ ఎలిఫిన్‌స్టన్ * ఓడియన్ * సాహినీస్
అశోక్ * సన్
థియేటర్లలో ప్రదర్శింపబడును
ప్రతిదినము 3 ఆటలు
(నవంబరు 7 వ తేదీన సాయంత్రం ఆట & రాత్రి ఆట మాత్రమే)

For IDEAL listening ALL the time!


5 వాల్వులు ఎసి. 3 బ్యాండ్లు లక్కరంగు రెండుమార్లు ఇవ్వబడిన అందమైన కొయ్యపెట్టె
ధర రు. 220 నెట్
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, స్థానిక పన్నులు అదనం.
6 వాల్వులు ఎసి. 5 బ్యాండ్లు లక్క రంగు రెండుమార్లు ఇవ్వబడిన అందమైన కొయ్యపెట్టె
ధర రు. 370 నెట్
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, స్థానిక పన్నులు అదనం.
RESA RADIOS
ప్రపంచంలోని అన్ని కేంద్రాలు వినవచ్చు
* అత్యాధునిక కళాత్మక భాగములు
* పన్నెండు నెలలు పూచీ
తయారుచేయువారు: రీసా కంపెనీ
తంతి: Assembler ఆఫీసు: రీసా రేడియో షో రూమ్,
ఫోన్: 84380 పి.బి. 3755. 3/16. మౌంట్ రోడ్. మద్రాసు-2
ఆంధ్రరాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు:
ఎస్. ఎస్. రేడియో & ఎలక్ట్రికల్స్,
1-8-27/11, చిక్కడపల్లి, హైదరాబాద్-20.

అన్వేషించి తరించండి
ఇండియా
మచ్చలైన ఘన మాతృదేశం

కాబోరి తీరాలలో, అత్యాదరణమైన దృశ్యాలతో విలసిల్లే కేరళ
తిరాన్ని, తంజావూరు, మధురై, బజారహోలలోని
మహోన్నతమైన సుందర దేవాలయాలను, పచ్చపచ్చగా నిత్యకళ్యాణ మయంగా
కనుపించే అస్సాముని, బుద్ధభగవానుని జ్ఞానోదయసీమ-బీహార్‌ను, శిల్పకళా వైదగ్ధ్య విలసితమైన అజంతా,
ఎల్లోరా గుహలను, మొగలాయి రాజుల "భూలోక స్వర్గసీమ"-కాశ్మీర్‌ను,
రాయిరాయికి, గుట్టగుట్టకు ప్రసిద్ధమైన చరిత్ర కలిగివున్న రాజస్థాన్‌ను, మనోహరమైన
మానసోల్లాసం కలిగించే అనంత్యాకమైన సుందర
నందనవన సీమలు కూలూ, సిమ్లా, ముస్సూరీ, నైనిటాల్, డార్జిలింగ్-
మైమరపించే కళ హృదయోత్తుంగ శృంగాలను ఈ సంవత్సరమే దర్శించి తరించండి.
మీ ప్రయాణపు రిజర్వేషన్లు
కనుక్కుండి మీ సమీపంలోగల
భారత ప్రభుత్వం
టూరిస్ట్ ఆఫీసును
సంప్రతించండి
టూరిస్ట్ ప్రమోషన్ ఆఫీసులు: బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు • ఆగ్రా
బెంగుళూరు • వారణాసి • బెంగుళూరు • భోపాలు • కొచ్చిన్ • డార్జిలింగ్ • డ్రైవాడ

కావలెను
విశాఖపట్టణపు రేవులో వచ్చు స్టీమరు కు ఆహార వస్తువులు, మిషినరీ సామాగ్రి సప్లయి చేయు మా బ్రాంచి ఆఫీసు మేనేజ్‌మెంటు చేయుటకు సెక్యూరిటీ కట్టగల వారినుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. తదితర వివరములకు మీదరఖాస్తులను వెంటనే M/s WILCO & Co. 24, North Beach Road, Madras-1.కు పంపండి

నోటిసు

(1956 సం॥ కంపెనీల చట్టము సెక్షను 412 (2) అనుసరించి)

1956 సం॥ కంపెనీల చట్టము 346 సెక్షను సమన్వరించిన్నీ మరిన్నీ ఆంధ్రప్రదేశ్ కంపెనీల రిజిస్ట్రారువారి నెం T. 113 తి. 10-7-1961 ఉత్తరువు ననుసరించిన్నీ 1953 జూలై 5 వ తేదీని ఈకంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశములో ఆమోదింపబడిన తీర్మానాలనుపారము ఈకంపెనీ డైరెక్టర్లు బోర్డుయొక్క చైర్మన్ యాజమాన్యమునే ఈకంపెనీ కార్య నిర్వహణము జరుగవలయుననియు, ఆ చైర్మన్‌నకు తన అధికారము అంతియుగాని, కొంతగాని ఆ కంపెనీ కార్యదర్శికిగాని, ఏ కొక్క డైరెక్టరునకుగాని తన యధోచిత అభిప్రాయమునుబట్టి, బోర్డు డైరెక్టర్ల తీర్మానమ్మద్వారా అవసరమని తోచినపుడెల్ల సంక్రమింప జేయుటకు అధికారము గలిగి యుండవలయుననియును" గల హంశిమును పెంట్రల్ గవర్నమెంటు వారి ఆమోదము బడయుటకు కోరదమైనదని ఇంగు మూలముగా ఆంధ్ర ప్రచారిణి లిమిటెడ్, రామచంద్రపురం వారి వాటాదారులందరికును తెలియజేయుచున్నది.

(సం) దా. సత్యనారాయణమూర్తి, కార్యదర్శి, రామచంద్రపురం.

విద్యావంతులతో కూడిన దొంగల ముఠా పట్టివేత

15 వేల రూపాయల సొత్తు స్వాధీనం

ఫరూకాబాద్, నవంబరు 2: పదిహేను వేల రూపాయలు విలువచేసే దొంగసొత్తుతో పట్టుబడిన 9 మంది దొంగలముఠాలో కులీనుడైన ఒక పట్టభద్రుడూ, పలువురు విద్యావంతులూ వున్నట్లు వెల్లడిఅయింది.

రైళ్ళల్లోనూ, ఇతరత్రానూ దొంగతనాలుచేసే ఒక పెద్దముఠాకు చెందిన ఈ 9 మందినీ మొన్న సానిక పోలీసులు పట్టుకొన్నారు. వీరిలో ఇద్దరు స్త్రీలు కూడా వున్నారు. ముఠా నాయకుడు తప్పించుకు పారిపోయాడు. వీళ్ళవద్ద వున్న పదిపెట్టెలలో 4 రేడియోపెట్టెలు, రిస్టువాచీలూ, ఫానులూ, కొన్ని ఎలెక్ట్రిక్ సామానులూ, కెండి, బంగారు వస్తువులూ, ఖరీదైన బట్టలూ వున్నాయట. వీటిలో చాలా భాగం ఈ వూళ్ళోనే గడచిన కొలది మాసాలలో జరిగిన 22 దొంగతనాలలో పోయినసొత్తు అని పోలీసు అధికారి ఒకరు తెల్పారు.

అఖిలభారత సూర్యవంశ మహాసభ

హైదరాబాద్, అక్టోబరు 30: అఖిల భారత సూర్యవంశి (కసాయిలు) మహాసభ డిసెంబరు ఆరునారములో జరుగుతుంది. వెనుకబడిన కులానికి చెందిన ఈ జనాభా తెలంగాణాలోనే మూడు లక్షల వరకు ఉన్నారు.

DA రంగాం

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ ఆశ్వయుజ బ॥ దశమి 1961 సం॥ నవంబరు 3 శుక్రవారం
శు॥ దశమి వ. 9-4; పూర్వ ఫల్గుణి తె. 4-15; వర్జ్యం ఉ. 10-18 ల 12-6 కు.
బ॥ ఏకాదశి నవంబరు 4 శనివారం
శు॥ ఏకాదశి వ. 11-26; ఉత్తరఫల్గుణి పూ॥ తె; వర్జ్యం వ. 12-13 ల 1-59 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొసరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
పొరులకు పని సేయుటకునికి
పరాయణము పరమదర్మపథములు 'తల్లన్'.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ ఆశ్వయుజ బ॥ దశమి
శుక్రవారం

ప్రత్యేక రైల్వేమండలం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వేమండలం వుండాలన్న కోర్కె ఇప్పటిదికాదు. ఎప్పటి నుంచో ఆంధ్రులు దీన్ని కోరుతున్నారు. సాధ్యమైనంత వరకు, ప్రత్యేక మండలాన్ని సాధించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని సాగనీయడం లేదు. ఇందుకు వారు చెబుతున్న కారణాలు సబబుగా కూడా లేవు.

భాషనుబట్టి రాష్ట్రాలను విభజించినట్లు, రాష్ట్రాలను బట్టి రైల్వే మండలాల విభజన జరగదు, జరగరాదు అన్నది వీరి వాదాలలో ఒకటి; ఇది అర్థం లేని వాదం. భాషను బట్టి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా, రాష్ట్రాన్నిబట్టి రైల్వే మండలాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ఎవ్వరూ కోరడం లేదు. రాష్ట్రంయొక్క అవసరాలను పురస్కరించుకొని ఈ మండలాన్ని ఏర్పాటు చేయమంటున్నారు. ఈ కోరికలో బేసబబు ఏమీలేదు. ఎందుచేత నంటే ఆంధ్రప్రదేశ్ బహు విధాలుగా మిగుళ్లువున్న దేశం. ఆహారధాన్యాలలో నేమి, ఇంకా ఇతరమైన వ్యావసాయపు పంటలలోనేమి ఈ రాష్ట్రం మిగులు రాష్ట్రం. అయితే, కేంద్ర ప్రభుత్వమేమి, రైల్వే శాఖవారేమి పారిశ్రామికమైన వస్తువులు రవాణాకు కల్పిస్తున్న సౌకర్యాలను వ్యావసాయకవస్తువుల రవాణాకు కల్పించడంలేదు. అనగా పారిశ్రామిక వస్తువులపట్ల ఒకదృష్టితోను, వ్యావసాయక వస్తువుల పట్ల ఇంకోదృష్టితోను వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఈ రకమైన పక్షపాతాన్ని విరక్తిస్తున్నది. అందుకే ప్రత్యేక రైల్వే మండలాన్ని కోరుతున్నది. ఈ ప్రత్యేకమండలాన్ని ఏర్పాటు చేసినప్పుడే కేంద్రమేమి, రైల్వేశాఖవారేమి ఈ రెండురకాల వస్తువుల రవాణాకు సంబంధించిన సమస్యలను సమదృష్టితో చూస్తున్నట్లు వ్యక్తం అవుతుంది.

ఆంధ్ర ప్రత్యేక మండలం కావాలనడానికి ఇంకో కారణం కూడా వుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో వున్న రైలు మార్గాలు, దక్షిణ, ఆగ్నేయ, మధ్య రైల్వే మండలాలలో వున్నాయి. అందువల్ల ఏమి పనులు జరగాలన్నా ఏమి సౌకర్యాలు కల్పనకావాలన్నా కష్టం అయిపోతున్నది. ఇది అంతా 'త్రియోకా' స్వారీ లాగావుంది. ఈ మూడుగుఱ్ఱాల స్వారీని భరించడం కష్టం అని ఆంధ్రులకు అనుభవం వల్ల తెలిసింది. అందుకే ఈ ప్రత్యేక మండల వాంఛ ప్రబలం అవుతున్నది.

అయితే ఇందుకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఒకవిధమైన జబాబు లభిస్తున్నది. బీహారురాష్ట్రం మూడుగాక, ఐదు రైల్వేమండలాలలో వుంది. దానికిలేని ప్రత్యేక రైల్వేమండలం ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అని. ఈ వాదం అర్థం లేనిది. బీహారు, ఆంధ్రప్రదేశ్ ఒకస్థాయిరాష్ట్రాలుకావు. బీహారు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న రాష్ట్రం. అట్టి రాష్ట్రాలలో రైల్వేసౌకర్యాలు అధికంకావడానికి ప్రణాళికా సంఘం కూడా ఎట్టి అభ్యంతరమూ చెప్పడం లేదు. పైగా, క్రొత్త రైల్వే సౌకర్యాలు అన్నీ పరిశ్రమలు వున్న రాష్ట్రాలలో, లేక, పరిశ్రమలను స్థాపిస్తున్న రాష్ట్రాలలో జరగాలనికూడా ప్రణాళికా సంఘం స్పష్టంచేసివుంది. అనగా పరిశ్రమలు వున్న రాష్ట్రాలను ఒక దృష్టితో, పరిశ్రమలు లేని వ్యావసాయక రాష్ట్రాలను ఇంకో దృష్టితో చూడడం ప్రణాళికాధర్మంలో భాగం అయిపోయింది. ఈ అన్యాయాన్ని భరించలేకనే వ్యావసాయక రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రైల్వేమండలాన్ని, అధికంగా రైల్వేసౌకర్యాలను వాంఛిస్తున్నది. అంటే పారిశ్రామికరాష్ట్రమైన బీహారుతో, తన్ను సరిపోల్చడంలో వున్న అక్రమాన్ని, అర్థరహితత్వాన్ని గుర్తించవలసిందిగా కూడా కోరుతున్నది.

ఆంధ్రుల ఈ ప్రత్యేక రైల్వే మండలం కోరిక అనుచితంగా వున్నదన్న భావాన్ని కూడా కొందరు వ్యక్తంచేయడం వుంది. ఆంధ్రప్రదేశ్ సమస్యలు ఏమిటో ఎరగనివాళ్ళు అట్టి మాట అంటే, సహించడంలో కొంత అర్థం వుంది; కాని రాష్ట్రగవర్నరే ఈ మధ్య అట్లా ఒకవిమర్శ చేసివున్నారు. గవర్నర్‌గారికి ఇప్పుడు రాష్ట్ర సమస్యలు ఏమో అవగతం కాలేదనాలా? లేక, అవి అర్థం అయికూడా వేరువిధంగా మాట్లాడుతున్నారనుకోవాలా?

అసలు రైల్వేమండలాలు ఇప్పుడు వున్నంత విస్తీర్ణంగా వున్నందువల్ల, ప్రజల అవసరాలను గమనించడానికిగాని, గమనించి, ఆసమస్యలదృష్ట్యా రవాణావ్యవహారంలో తగిన మార్పులు చెయ్యడానికిగాని వీలు కల్గడంలేదు. అంతేగాక, ఈ విస్తృత రైల్వేమండలాల మూలంగా రాష్ట్ర దురభిమానాలు మొదలైనవి పెరుగుతున్నాయి. పై అధికారంలో వున్న రాష్ట్రాలవారు తాము చెందిన రాష్ట్రాలసంగతి చూచుకుంటున్నట్లుగా, అదే మండలంలోని ఇతరరాష్ట్రాల సంగతి పట్టించుకోవడం లేదన్న అపప్రథో, ప్రథో ఒకటి వుంది. ఇది జాతీయ ఐక్యతకుకూడా భంగకారిగా వినియోగ పడుతున్నది. ఉదాహరణకు, దక్షిణాదిని నాల్గురాష్ట్రాలు వుండగా ఈ నాల్గురాష్ట్రాలలోను వాగన్ల కొరత కానీయండి, మరో కొరత కానీయండి - ఈ రైల్వేలకు సంబంధించి సంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోనే కన్పిస్తున్నాయి. దక్షిణరైల్వే మండలంలోని ఇతరప్రాంతాలలో లేని కొరత ఈరాష్ట్రంలో మాత్రమే ఎందుకు ఏర్పడాలి? ఇందుకు ఈ విస్తృత దక్షిణ మండలమే కారణం అని ఆంధ్రులు అనుకుంటే అందులో దోషంలేదు. మరి ఇట్టి అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నప్పుడు, ప్రత్యేక రైల్వే మండలాన్ని కోరడంలో వున్న దోషం ఏమిటి?

ఈ అన్ని విషయాలను కేంద్రం పట్టించుకోవాలి. దేశంలో ఎక్కడ, ఎవరు ఫలానావనివల్ల తమకు అన్యాయం జరుగుతోందని భావించినా ఆ దోషం వారిదికాదు, తమదే నని కేంద్రం గమనించాలి. ఆ అన్యాయాన్ని సరిదిద్దాలి. లేకపోతే, ఎన్ని ప్రణాళికలు అమలుజరిపినా, ఆ అన్యాయం అట్లాగే ఉండిపోతుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతున్న బహు అన్యాయాలలో ఈ రైల్వేలనుగూర్చిన అన్యాయం ఒకటి. ఇది దిద్దుబాటు కావాలి. అంటే, ఆంధ్రప్రదేశ్‌కు విధిగా ప్రత్యేక రైల్వేమండలాన్ని ఏర్పాటుచేయాలి.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

బి. ఏ., బి. కాం., బి. ఎస్‌సి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 2 : 1961 సెప్టెంబరులో జరిగిన ఈపరీక్షల ఫలితాలు ఇవి:—

బి. ఏ. డిగ్రీ
(ఓల్డు రెగ్యులేషన్సు)
భాగం-1ఇంగ్లీషు సాహిత్యం

ప్రథమ తరగతి : లేరు.
రెండవతరగతి: 1912 మరియు 2657
మూడవ తరగతి : 1661 73 74 85 86 89 1703 12 13 16 20 32 70 71 79 80 81 83 87 89 1801 19 20 27 31 33 35 36 40 42 44 46 49 83 97 99 1900 01 02 03 09 10 14 16 17 47 50 51 53 55 57 60 63 74 91 2004 ఎ 36 44 45 49 50 53 54 56 57 58 61 63 64 66 69 71 73 74 80 81 82 87 88 89 90 91 94 95 96 97 98 2100 03 06 10 12 17 18 49 69 72 2207 13 14 15 22 23 28 41 46 57 62 72 97 2300 01 02 03 06 07 10 11 12 16 17 18 19 23 24 25 26 28 30 31 32 33 34 35 36 37 39 40 41 72 74 94 95 98 2429 32 33 34 35 37 41 42 43 46 47 50 53 58 83 89 90 92 93 95 2501 03 09 13 33 35 36 38 39 40 41 44 45 47 48 50 51 52 53 80 82 84 96 99 2631 32 38 39 42 43 45 46 47 48 50 51 53 54 55 74 80 94 96 98 99 2700 01 04 07 08 10 11 15 16 18 21 37 49 50 51 52 53 54 58 59 60 61 62 63 65 67 68 81 82 2803 57 58 60 63 65 68 70 71 75 79 80 83 87 90 92 93 94 97 98 2900 38 44 46 48 50 51 80 81 86 87 88 89 90 92 94 96 97 98 99 3001 04 05 06 07 08 09 13 14 15 17 19 20 21 22 23 24 26 27 28 29 79 3100 02 04 05 06 07 08 10 16 17 18 20 మరియు 22.

కింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు. 1911 2542 2984.

కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు—1784 2119 2452 2470 2482 2821 మరియు 2888.

భాగం 2 ఎ. రెండవభాష

ప్రథమ తరగతి : 1855 2296 మరియు 2425.
రెండవ తరగతి : 1899 1925 2143 2245 2396 2424 2469 2471 2693 2863 2864 2924 2985 2986 మరియు 3068.
మూడవ తరగతి : 1650 92 93 94 95 96 98 1700 12 18 19 35 70 93 98 1810 19 53 54 56 57 58 59 60 64 65 66 85 97 98 1900 19 20 22 23 24 37 38 47 50 51 52 53 54 65 66 67 68 69 70 72 75 91 93 2005 06 36 44 50 53 54 55 56 57 2120 22 23 26 27 28 33 36 37 38 39 44 45 46 47 2230 32 44 57 63 73 75 76 98 2300 01 02 03 42 43 44 46 47 48 49 52 53 54 55 56 94 95 97 99 2400 29 33 59 61 62 63 64 65 67 68 72 73 89 2504 33 34 35 59 60 62 63 64 65 66 67 70 71 72 80 86 96 97 2603 30 31 58 60 62 64 65 66 67 74 75 80 92 94 95 96 98 99 2700 01 02 22 23 24 25 26 27 28 30 31 37 48 49 76 83 87 2803 04 05 25 27 48 57 58 59 60 61 62 2901 03 05 06 07 08 09 12 14 15 16 17 21 25 44 46 47 52 53 54 80 83 87 88 89 90 91 92 93 94 96 98 99 3030 33 38 49 52 53 57 59 60 61 65 74 98 3100 02 26 27 28 మరియు 29.

కింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు—2466 2770 2956 2984 3064 3066 మరియు 3125.

కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు—2345 2470 2482 మరియు 2821.

భాగం 3 - ఆప్షనల్
గ్రూపు-1-గణితం

ప్రథమ తరగతి—లేరు.
రెండవ తరగతి : 2378 2383.
మూడవ తరగతి—1650 1723 24 25 28 1801 04 06 71 76 1928 77 82 86 2150 52 54 2235 50 51 2380 81 82 86 88 89 2509 87 2786 88 95 మరియు 3070.

కింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు—2246 మరియు 2361.

(గ్రూపు 2-ఎ, ఫిజిక్స్‌మెయిన్)
కెమిస్ట్రీ సబ్సిడియరీ

ఒకటి, రెండు, మూడు తరగతులలో గెలుపొందినవారు లేరు.

(గ్రూపు 2-బి- కెమిస్ట్రీ(మెయిన్)
ఫిజిక్స్ (సబ్సిడియరీ)

ఒకటి రెండు తరగతులలో లేరు.
మూడవ తరగతి—1730 1731.

గ్రూపు 2—సి. బోటనీ (మెయిన్)
జూ ఆలజీ (సబ్ సీడియర్)

ఒకటి, రెండు, మూడు తరగతులలో లేరు.

గ్రూపు 3 ఎ ఫిలాసఫీ

ఒకటి, రెండు తరగతులలో లేరు.
మూడవ తరగతి :—1989 1990.

గ్రూపు 3 బి. ఫిలాసఫీ

ఒకటి, రెండు తరగతులలో లేరు.
మూడవ తరగతి :—2936.

గ్రూపు 4 చరిత్ర ఆర్థిక శాస్త్రం (చరిత్రప్రధానం)

ఒకటి, రెండు తరగతులలో లేరు.
మూడవ తరగతి :—1656 57 58 59 60 1733 35 36 37 38 39 40 41 1809 77 78 79 80 81 1935 36 92 93 95 96 97 98 2000 1 4 2162 64 67 2236 57 58 59 61 62 64 65 66 67 68 70 71 2361—ఎ 62 90 92 93 2479 80 2511 75 76 89 90 91 93 94 95 2674 75 76 77 79 2805 9 10 11 12 13 15 16 17 18 2938 40 41 42 3076 మరియు 78.

కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు. 1999, 2735 మరియు 2807.

గ్రూపు-5- చరిత్ర-ఆర్థికశాస్త్రం (ప్రధానం)

ప్రథమ తరగతి :—1762 మాత్రం.
రెండవ తరగతి :—2284 2624 2963 మరియు 3089.
మూడవ తరగతి :—1661 63 64 65 68 70 71 1706 7 8 9 10 47 51 52 54 55 1810 12 17 18 88 90 93 1938 39 40 42 2011 22 25 29 30 33 2169 72 73 74 75 76 79 80 81 83 85 87 91 92 94 98 99 2203 73 75 76 79 80 81 85 87 90 91 92 2370 94 97 99 2401 2 3 5 7 17 18 20 22 87 2515 21 24 78 97 2603 6 10 11 12 15 17 21 23 25 26 83 85 86 2738 43 2825 26 29 31 32 37 38 44 47 2946 48 51 53 54 58 62 64 67 69 72 74 76 77 78 3081 82 84 85 86 87 88 90 91 92 93 మరియు 94.

కింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు :—2286, 2408, 2614 2956.

కింది నెంబర్ల ఫలితాలు నిలుపు చేశారు : 2034 2035 2482 2321 2836 2842 మరియు 2961—ఎ.

గ్రూపు - 6 - భాషలు - ఇంగ్లీషుతో సహా

మొదటి తరగతి లేరు.
రెండవ తరగతి :—1896 2746 2981 మరియు 3095.
మూడవ తరగతి :—1766 1819 20 21 22 23 1946 48 49 2038 42 44 2206 9 93 94 95 97 98 2424 26 88 2527 28 29 31 32 2692 2744 2850 52 53 54 3096 మరియు 97.

కింది నెంబరు ఫలితం తర్వాత ప్రకటిస్తారు :—1711.

ఒ. టి. హోలరు

బి. ఎస్. సి. లో భాగం ఒకటి ఇంగ్లీషులోను, బి. ఎ. భాగం మూడు గ్రూపు 6 లోను గెలుపొందినవారు.
1702 1800 1926 2732 2932 మరియు 3134.

బి. ఎస్‌సి.లో భాగం—ఇంగ్లీషులో మాత్రమే 1973 2474 2668 2773 2928 2930 మరియు 2931.

గ్రూపులో :—2673 మరియు 3135

బీకాం డిగ్రీ
(ఓల్డు రెగ్యులేషన్)

భాగం—1. ఇంగ్లీషు
ప్రథమ తరగతి—లేరు.
రెండవ తరగతి :—891 మాత్రం.
మూడవ తరగతి :—745 805 07 మరియు 808.

భాగం-2-హిందీ

ప్రథమ తరగతి :—791.
రెండవ తరగతి—లేరు.
మూడవ తరగతి :—676 703 07 46 73 92 846 47 76 91.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు 687.

భాగం-3

ఒకటి, రెండు, మూడు తరగతులలో లేరు.

భాగం-3-ఎ

653 55 57 81 708 22 45 51 54 55 78 814 49 53 55.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు—819.

భాగం-3-బి

659 60 71 82 85 99 705 11 30 34 38 40 58 70 80 85 87 802 7 38 43 60 61 65 66 మరియు 90.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు :—675.

బి. ఎస్‌సి. డిగ్రీ
(ఓల్డు రెగ్యులేషన్)

భాగం—1 ఇంగ్లీషు :—165.

భాగం-2. ఆప్షనల్స్
గ్రూప్-ఎస్

2-ఎ. (మెయిన్ సబ్జెక్టులు)
ప్రథమ తరగతి :—129.
రెండవ తరగతి :—138 మరియు 173
మూడవ తరగతి :—28, 33 48 49 58 62 73 76 83 90 91 93 98 109 12 28 30 37 44 45 46 57 69 93 94 95.
ఫలితం ప్రకటన నిలుపు చేసిన నెంబర్లు 34 మరియు 80.

2. బి. సబ్సిడియరీ సబ్జెక్టులు

ప్రథమ తరగతి లేరు.
రెండవ తరగతి :—129 138 173.
మూడవ తరగతి :—7 10 21 23 25 40 52 55 57 61 71 75 76 81 82 84 89 91 97 98 102 9 12 15 17 45 46 49 50 60 70 80 82 83 92 202 3 4 5 మరియు 7.
తర్వాత ఫలితాలు ప్రకటించే నెంబర్లు:—24 50 78 107 178.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

బి. ఎ. బి. ఎస్‌సి. ఫలితాలు

తిరుపతి, నవంబరు 2: సెప్టెంబరులో జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇవి.

బి. ఎ. డిగ్రీ
(ఓల్డురెగ్యులేషన్స్)
భాగం-1-ఇంగ్లీషుభాష సాహిత్యం

ప్రథమ, ద్వితీయ తరగతులలో లేరు
మూడవతరగతి: 2 టు 5 7 9 టు 11 18 టు 17 19 టు 28 30 38 టు 35 37 38 41 42 44 45 60 62 64 టు 72 76 టు 82 105 7 టు 9 12 13 15 17 టు 20 23 24 26 టు 29 31 టు 34 36 టు 38 65 66 68 69 78 టు 75 79 టు 84 86 టు 89 96 201 2 4 టు 13 18 19 22 24 25 27 30 32 టు 37 39 41 44 టు 46 49 టు 51 77 80 84 87 88 90 టు 94 98.

భాగం 2-ఎ. రెండవభాష

ప్రథమ తరగతి : లేరు.
ద్వితీయ తరగతి : 277.
మూడవ తరగతి : 1 2 59 60 62 84 105 15 41 68 71 72 95 టు 99 201 52 మరియు 78.

భాగం - 3-ఆప్షనల్ (గ్రూప్సు)

(గ్రూపు (1) గణితం : ప్రథమతరగతి లేరు.
రెండవ తరగతి : 151,
మూడవ తరగతి : 85 88 89 92 95 99 148 208 53 57 మరియు 58

(గ్రూపు-2-డి-జూఆలజీ (మెయిన్), బొటనీ

ప్రథమ తరగతి: లేరు.
ద్వితీయ తరగతి: లేరు.
మూడవ తరగతి 51.

(గ్రూపు 3 ఫిలాసఫీ

ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతులలో లేరు.

(గ్రూపు-4-చరిత్ర-ఆర్థికం చరిత్ర (మెయిన్)

ప్రథమ తరగతి- లేరు.
ద్వితీయ తరగతి- లేరు.
మూడవ తరగతి- 101 18 208 10 65 టు 67.

(గ్రూపు-5 చరిత్ర ఆర్థికం (మెయిన్)

ప్రథమ తరగతి- లేరు.
రెండవ తరగతి- లేరు.
మూడవతరగతి-10 52 56 65 67 102 టు 5 56 58 టు 61 69 94 211 13 17 68 టు 70 73 75 76 83 84.

(గ్రూపు-4 తెలుగు దక్షిణభారత చరిత్ర

ప్రథమ తరగతి- లేరు.
ద్వితీయ తరగతి- లేరు.
మూడవ తరగతి- 58 123 296.

(గ్రూపు-7-సంగీతం

ప్రథమ తరగతి-లేరు.
ద్వితీయ తరగతి-లేరు.
మూడవ తరగతి-297.
తర్వాత ఫలితం ప్రకటించే నెంబరు. 116.

బి. ఎస్‌సి. డిగ్రీ
(ఓల్డు రెగ్యులేషన్స్)

భాగం-1-ఇంగ్లీషు 87.

భాగం-2-ఎ. (మెయిన్ సబ్జెట్సు)

ప్రథమ తరగతి : 26.
ద్వితీయ తరగతి : 29 39.
మూడవ తరగతి : 2 3 5 19 27 28 32 33 38.

భాగం-2-బి. (సబ్సిడియరీ సబ్జెట్టు)

ప్రథమ తరగతి : లేరు.
రెండవ తరగతి : 19 39.
మూడవ తరగతి : 12 13 14 16 26 29 35 36 41.
తర్వాతఫలితం ప్రకటించే నెంబరు : 40.

బి. ఎస్‌సి. (ఆనరు)

భాగం-2-సబ్సిడియరీ గణిత శాస్త్రంలో
ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతులల్లో లేరు.

కటాంగాపై సమితి సేనల చర్యకు అమెరికా మద్దతు

షోంబే విమానాలు కూల్చేందుకు భారత కాన్బెర్రా వినియోగం: కాంగో సేన ముట్టడి మొదలు

వాషింగ్టన్, నవంబర్ 1: కాంగోలోని కటాంగా కసై సరిహద్దుప్రాంతంలో శాంతిపున రుద్ధరణకు ఐక్యరాజ్యసమితిచేసే ప్రయత్నాలను అమెరికా పూర్తిగా బలపరచగలదని అమెరికన్ విదేశాంగశాఖ ప్రముఖుడు ఒకరు నేడు వెల్లడించారు.

కసై సరిహద్దు ప్రాంతంలో కటాంగా విమానాలు బాంబులవర్షం కురిపించి రైలుమార్గాన్ని, గ్రామాలనూ విధ్వంసం చేశాయి. దాడిచేసే కటాంగా విమానాలపై చర్యతీసుకోవటంతో సహా సమితి తీసుకుంటున్న దర్యలను అమెరికా సమర్థించగలదని ఆయన అన్నారు.

కటాంగా విజభినను తుదముట్టించటానికి ఐక్యరాజ్యసమితి కంటనే ఖచ్చితమైన చర్యతీసుకోవాలని ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీ నేడు ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు శ్రీ మాంగిస్లిస్‌ను ఒకతింతిలో అభ్యర్థించారు.

ఐక్యరాజ్యసమితి 'కాంగో క్లబ్' నేడు సమావేశమైంది. కాని సమావేశ వివరాలు ప్రకటించలేదు.

ఎలిజబెత్ విల్లీలోని సమితి ప్రతినిధి డా॥ ఒబ్రెయిన్‌ను కటాంగా చర్యలకు తీవ్రవిరసన తెలుపవలసిందని సమితి ఆదేశించింది, కటాంగా యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటం దృష్ట్యా సమితి 'ఒప్పందానికి ఎంతిమేరకు కట్టుబడి ఉండతలచింది' అని శ్రీ ఒబ్రెయిన్ న్యూయార్క్‌లోని సమితి ప్రధాన కార్యాలయాన్ని ప్రశ్నించి ఉన్నారు.

రంగంలోకి భారత విమానాల ప్రవేశం

లియోపాల్ విల్లీ, నవంబరు 1: దక్షిణ కసైపై బాంబులు వేస్తున్న కటాంగా విమానాలను వెంటాడటం కొరకు విహరిస్తున్న స్వీడిష్ ఇథియోపియా యుద్ధ విమానాలతో పాటు మూడు భారత కాన్బెరా విమానాలు కూడా నేడు రంగంలోకి దూకాయి.

నిన్న న్యూయార్క్‌తో సంప్రతించినమీదట సమితి ఆధికారి బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖేయీ కటాంగా విమానాలను కూల్చివేయవలసిందని సమితి విమానాల నాదేశించారు. కటాంగా విమానాలు ఎగురుతున్నా లేక భూమిపైన దిగిఉన్నా కూడ కూల్చివేయవలసిందని వ్రాతపూర్వకమైన ఆదేశాలు సమితి విమాన దళానికి అందాయి. కటాంగా విమానాలకొరకు వేట నేటితుదియం నుండీ భారీఎత్తున ప్రారంభమైంది.

ఆజోలా ప్రభుత్వానికి సమితి పూర్తిగా లభించటంతో శ్రీ ఆజోలా కటాంగాపై పోలీసు చర్య తీసుకోమని తన దళాలను ఆదేశించారు. ఇప్పుడు సమితి విమానాల ఆచ్ఛాదన క్రింద కాంగో దళాలు కటాంగాలోకి పురోగమిస్తున్నాయి. జనరల్ మొబుటూ ఆధ్వర్యాన గల రెండుదళాలు ఒకటి 40 మైళ్ళ మేరకూ, ఒకటి 6 మైళ్ళ మేరకూ కటాంగాలోనికి చొచ్చుకొని పోయాయి. స్టాన్లీ విల్లీ నుండి ఆజోలా ఆదేశాన్ననుసరించి జనరల్ లుండూలా పంపిన దళం ఉత్తర కటాంగాలోనికి ప్రవేశిస్తున్నది. ఉత్తర కటాంగాలో సమితి కార్యక్రమ ఫలితంగా కటాంగా దళాలు చెదిరిపోయినందువల్ల, అక్కడి బాలుబాలెగకు షోంబేగోల జ్ఞాపకంతో అక్కడి ప్రజలకు షోంబే పై అంతి అభిమానమేమీ లేనందున కాంగో దళాలకు ఉత్తరకటాంగాలో ఆట్టేప్రతిరోధం ఉండదనుకుంటున్నారు. కాంగో దళాలు కటాంగాలో ప్రవేశించడాన్ని నిరోధించకపోగా వాటిపై షోంబే దళాలు దాడిచేయకుండా సమితి దళాలు రక్షణకవచంగా వ్యవహరిస్తాయని తెలుస్తున్నది. కటాంగా తన దళాలను రంగంలోకి దూకనీస్తే ఎదుర్కోవటానికి సంసిద్ధంగా వుండమని కటాంగాలోని సమితి దళాలకు ఆదేశాలు జారీచేశారు. సమితి అదనపు బలాలలనుకూడ కటాంగాలోకి తరలిస్తున్నది.

ఇదిలావుండగా "కాంగోసేవవిధ్వంసకాండనుండి తప్పించుకోవటానికి కటాంగా కసై సరిహద్దున వున్న 10 వేల కటాంగా కుటుంబాలు గ్రామాలు వదలి పారిపోయివచ్చాయ" అని కటాంగా విదేశాంగమంత్రి శ్రీ కింబా నతర్వాత ఆరోపించారు.

కాంగో దళాలు అనేక గ్రామాలను దగ్ధంచేశాయనీ ప్రజను నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోశాయనీ, స్త్రీలనూ శిశువులనూ బందీలుగా తీసుకున్నాయనీ ఆయన ఆరోపించారు.

కాంగో దళాలను తడుపుతున్నది తమచే గత ఆగస్టులో ఖర్చుపు చేయబడిన విసిరే కూలి సైనికులు, కూలికి వచ్చిన తదితర విదేశీయులూ అని ఆయన అన్నారు.

లేఖలు

పాఠశాలల సెలవులకు మత ప్రాతిపదిక దేనికి?

ఈనెల 27, 28 తేదీలలో పత్రికలలో పాఠశాలలకు చలికాలపు సెలవులు అను విషయముపై ఈ సంవత్సరము కొంత మార్పు వచ్చినట్లు వెలువడినది. ఇంతకు క్రితం డిసెంబరు 23 నుండి జనవరి 3 వరకు పాఠశాలలకు సెలవు లుంటుండేవి. కాని ఈ సంవత్సరమునుండి జనవరి 3 నుండి 18 వరకు సైనెలవులు మార్చినట్లు మరియు క్రిస్టియను స్కూల్సుకు మాత్రము తోగడ మాదిరిగానే డిసెంబరులో క్రిస్మస్ సెలవలు అనుభవించవచ్చు. నని యున్నది. పూర్వము సైనెలవు నిర్ణయంలో మొహరమునకు తదితర పండుగలకు 15, 20 రోజులు వరుసగా పండుగల సెలవులని ఇచ్చేవారు. ఈ సైనెలవులను మూసిన తదుపరి తిరిగి ముస్లిములు, తదితర మతస్థులు వారి వారి కనుకూలమునుగ వేర్వేరు సమయములలో సెలవుల కొరకు అభ్యర్థించవచ్చు. క్రైస్తవేతర పాఠశాలల్లో క్రైస్తవ ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రైస్తవ పాఠశాలల్లో అలాగే ఇతరులు ఉండవచ్చు. దీనివల్ల క్రైస్తవులు అందరికీ సైనెలవులు ఒకేసారి దొరుకవు. కనుక విద్యాసంస్థ లన్నింటికీ మత ప్రాతిపదికమీద కాక సమానవిధంగా సెలవులు నిర్ణయించేయుట బాగుంటుంది. దీనితో మత ప్రాతిపదిక మీద విద్యాసంస్థల్లో గూడ ప్రత్యేక ప్రతిపత్తిమీద విభేదాలు పుట్టకుండా ఆవనూ వచ్చును. జాతీయ సమైక్యత అవసరమని భావింపబడుచున్న ఈ రోజుల్లో ఇలా ప్రవర్తించుట జాతీయ శ్రేయస్సుకు పనికిరాదు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో అసలే పనికిరాదు.

(వరంగల్లు) ముస్త్యాల శంకర్రావు.

పోలీసు కంట్రోలురూంల టెలిఫోన్ నెంబర్లు

అర్యా,

మన రాష్ట్రంలో పోలీసు శాఖవారు విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణము మొదలగు పట్టణములలో 'పోలీసు కంట్రోలు' రూములు ఏర్పరచి యున్నారు. వివిధ పట్టణములలో 'పోలీసు కంట్రోలు రూమ్సు' కు స్థానికముగా టెలిఫోను నెంబర్సు ఏర్పరచి యున్నారు. అవిధముగా గాక అగ్నిమాపక దళమువారు ప్రతి పట్టణమునకు ఒకే టెలిఫోను నెంబరు ఏర్పరచిన విధముగా కంట్రోలు రూమ్సు ఉన్న ప్రతి పట్టణములోను ఒకే విధమైన టెలిఫోనునెంబరు కేటాయించి ప్రజలకు సౌకర్యము గలుగజేయగలందులకు రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖవారికి విజ్ఞప్తి చేయుచున్నాను.

(గుంటూరు) కె. ఎస్. కె. వీరేంద్రబాబు.

మండూకశబ్దం అంటే?

అర్యా,

కూచిపూడి వారి కళా ప్రదర్శనాల్లో "మండూక శబ్దం" ముఖ్యంగా విన్పిస్తున్నారు. దయచేసి ఇందరి విశిష్టత యేమిటి? ప్రత్యేకత ఎట్టిది? వివరించ గోరెదను. కూచిపూడివారి ప్రదర్శనలు సాధారణంగా అష్టపదులు ప్రధానముగా పౌరాణిక కళా ఖండాలనే ప్రదర్శించుటమంటుట సాంప్రదాయమని ఎల్లరకు సువిదితమే గదా!

(కొల్లూరు) శిరం సాంబ్రదుష్ణ

కటాంగాపై సమితి సేనల చర్యకు అమెరికా మద్దతు

షోంబే విమానాలు కూల్చేందుకు భారత కాన్బెర్రా వినియోగం: కాంగో సేన ముట్టడి మొదలు

వాషింగ్టన్, నవంబర్ 1: కాంగోలోని కటాంగా కసై సరిహద్దుప్రాంతంలో శాంతిపున రుద్ధరణకు ఐక్యరాజ్యసమితిచేసే ప్రయత్నాలను అమెరికా పూర్తిగా బలపరచగలదని అమెరికన్ విదేశాంగశాఖ ప్రముఖుడు ఒకరు నేడు వెల్లడించారు.

కసై సరిహద్దు ప్రాంతంలో కటాంగా విమానాలు బాంబులవర్షం కురిపించి రైలుమార్గాన్ని, గ్రామాలనూ విధ్వంసం చేశాయి. దాడిచేసే కటాంగా విమానాలపై చర్యతీసుకోవటంతో సహా సమితి తీసుకుంటున్న దర్యలను అమెరికా సమర్థించగలదని ఆయన అన్నారు.

కటాంగా విజభినను తుదముట్టించటానికి ఐక్యరాజ్యసమితి కంటనే ఖచ్చితమైన చర్యతీసుకోవాలని ఇథియోపియా చక్రవర్తి హైలీసెలాసీ నేడు ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు శ్రీ మాంగిస్లిస్‌ను ఒకతింతిలో అభ్యర్థించారు.

ఐక్యరాజ్యసమితి 'కాంగో క్లబ్' నేడు సమావేశమైంది. కాని సమావేశ వివరాలు ప్రకటించలేదు.

ఎలిజబెత్ విల్లీలోని సమితి ప్రతినిధి డా॥ ఒబ్రెయిన్‌ను కటాంగా చర్యలకు తీవ్రవిరసన తెలుపవలసిందని సమితి ఆదేశించింది, కటాంగా యుద్ధవిరమణ ఒప్పందాన

3 వ ప్రణాళిక ముగింపులోగా దేశ మంతటా మద్యనిషేధం

రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వాదేశం

న్యూఢిల్లీ, నవంబరు 2:

మూడవ ప్రణాళిక ముగింపులోపల దేశంలో పూర్తిగా మద్య నిషేధం అమలుజరుప బడేట్లుగా దశలవారీ కార్యక్రమాలను రూపొందించవ సిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలను కోరిందని తెలిసింది.

గత సెప్టెంబరులో కేంద్ర మద్య నిషేధ సంఘం ఇందుకుగాను ఒక సిఫార్సు చేసింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ మాసాంతంలో అందచేసే మద్యనిషేధ అమలు 'అంచెనా కార్యక్రమాలను' సంఘం పరిశీలించవలసి వున్నది.

మద్యనిషేధం అమలువల్ల మూడవ ప్రణాళికాకాలంలో ఎత్తైన జరిగే న్యాయా వస్తుందని అంచెనా వేసిన రాబడి కిక్కట్టే లోటు మొత్తం సుమంగా భరించేందుకు కేంద్రం ఇష్టపడుతున్నదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎల్. నందా రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేశారుగూడా.

కేంద్ర మద్యనిషేధ సంఘం చేసిన సిఫార్సులను సంఘ సభ్యులు వ్యక్తిగతంగా చేసిన సూచనలను దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల దృష్టికి తెచ్చింది.

"ప్రథమ దర్యాగా – మద్యనిషేధమున్న ప్రాంతాలకు, మద్యనిషేధము అమలుజరుప దలచుకున్న ప్రాంతాలకు దుట్టూ అనుకొనివున్న 10 మైళ్ళ ప్రాంతాల్లో మద్యనిషేధము అమలు జరుపాలి. మద్యనిషేధానికి అనుకూలంగా ప్రజాభిప్రాయము లేకపోతే శాసనాలు చేయడంవల్ల మద్యనిషేధ కార్యక్రమాన్ని ఫలవంతంగా అమలు జరుపడం సాధ్యపడదు.

మద్యనిషేధానికి సమూలా శాసనమును రూపొందించేవిషయాన్ని కేంద్ర పరిశీలించాలి. ప్రభుత్వోద్యోగులు మద్యపానము చేస్తే, అది కొన్ని పరిస్థితులలో దుర్నడతగా పరిగణించబడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారు.

వైద్యానికి మినహా 'గంజాయి' వుపయోగాన్ని మూడేండ్లలో దేశమంతటా నిషేధించాలి. ఇందుకుగాను 'గంజాయి' సాగును, చట్టబద్ధంగా ఉంచుతూనే గంజాయిపరిమితిని క్రమంగా ప్రతిఏడాది తగ్గించాలి. 'భంగు' విషయంలోయిలాగే చెయ్యాలి" అని కేంద్ర మద్య నిషేధ సంఘం సిఫార్సులు చేసింది.

ఏలూరుసమీపంలో కాల్పుల ఉదంతం

న్యాయవిచారణకు హరిజన శాసనసభ్యుల విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 31 : ఏలూరు సమీపములోని జాలిపూడిలో జరిగిన పోలీసు కాల్పులను గురించి ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని హరిజన శాసనసభ్యులు శ్రీయుతులు వేముల కూర్మయ్య (హరిజన శాసనసభ్యుల సంఘ అధ్యక్షుడు, ముళ్ళపూడి రాజేశ్వరరావు (రాష్ట్ర వెనుకబడిన వర్గాల సమితి అధ్యక్షుడు) నంబూరి శ్రీనివాసరావు వేడొక ప్రకటన చేశారు.

ప్రకటనలో ఇలా పేర్కొన్నారు :

"మేము 29—10—61 తేదీన జాలిపూడి, చాటపర్రు గ్రామములను దర్శించి అక్కడి హరిజనులను, ప్రజలను, అన్ని పార్టీల ప్రజలను స్వయంగా కలుసుకొని పోలీసు కాల్పులకు సంబంధించిన విషయాలను విచారించాము. నేరం జరిగిన స్థలాన్ని కూడా పరిశీలించాము.

కౌల్లేటి భూముల సాగు విషయములో మాగంటి రాఘవేంద్రరావుగారి ఆధ్వర్యాన నడుపబడుచున్న జాలిపూడి హరిజన సొసైటీ తిమ్మారావుగూడెం హరిజనులకున్నూ, మాగంటి చినసీతారామదాసుగారి ఆధ్వర్యాన నడుపబడుచున్న చాటపర్రు హరిజన సొసైటీ కొల్లవానికుంట సొసైటీవారికిన్ని మధ్య వైరమున్న కారణంగా పై గ్రామాలలో వాతావరణం కక్షలు ఉన్నవి. కౌల్లేరు భూముల సాగువిషయంలో జాలిపూడి హరిజనులకు, హిందువులకు మధ్య అప్పుడప్పుడూ జరుగుతున్న తగాదాల సందర్భంలో జాలిపూడి హరిజనులు పెట్టుకుంటున్న రిపోర్టులపై ఏలూరుతాలూకా పోలీసులు తగుమైన ఎట్టి చర్యలు తీసుకోక పోవడమే ఈ విషాద సంఘటనకు ముఖ్య కారణమని మేము భావించుచున్నాము.

26—10—61 తేదీ సాయంత్రం జాలిపూడిలో ఒక హరిజనుడు ఒక రజక బాలికను ఏదో అన్నాడనే కారణంచే రజకులు అతనిని బలంగా గాయపర్చారని రక్తం బట్టలతో ఆ హరిజనుడు తన మాలవల్లోకి చెప్పగా హరిజన పెద్దలు సుమారు 50, 60 మంది ఆ విషయం గురించి సవర్ణ గ్రామ పెద్దలను అడుగుటకుగాను వెళ్లారు. ఇరు వర్గాల మధ్య (ఒక వర్గం చాకళ్లు, కాపులు) తీవ్ర వాదోపవాదములు చెలరేగినవి. ఈలోగా పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ తాగడాన పర్దుబాటు చేయుటకు ప్రయత్నించగా ఎవరో ఒకరు ఆయనను కొట్టగా ఆయన అక్కడే పడిపోయారు. ఆయన్ను లేవనెత్త ప్రయత్నించిన ఒక హరిజనుడు కూడా దెబ్బలిని అక్కడే పడిపోయినాడు. ప్రెసిడెంటుగారి యింటికి 10 గజాల దూరంలో ఈ సంఘటన జరిగింది.

తరువాత హరిజనులు తమ చేరి (వాడ)కి పోతుండగా, ఆ వూరిలో ఉంచబడిన సాయుధ పోలీసులు అక్కడికి వచ్చినారు. వాళ్లను చూచి ఆయా ప్రక్క సందులనుండి తమ చేరికి పారిపోతున్న హరిజనులను పోలీసులు వెంట తరిమి కాల్పులు సాగించారు. ఇద్దరు హరిజనులు వెంటనే మరణించారు. గాయపడిన 15 మందిలో చాలామందికి వెనుక భాగమున, ప్రక్కల తుపాకి గుండ్ల గాయములు తగిలినవి. పోలీసువార్కి గాని, హరిజన నేతలకు గాని ఏరకమైన గాయములు తగులకపోవడము వింతైన విషయము.

ఈ పరిస్థితు లన్నిటిని సాకల్యంగా విచారించి, ఆలోచించిన మీదట "సాయుధ పోలీసులు ఆలోజన (26—10—61) జాలిపూడి హరిజనులపై కాల్పులు జరుపవలసిన పరిస్థితులు ఏమియు లేవన్నీ, ఇది కేవలము జాలిపూడి హరిజనులకు వ్యతిరేకులైన వారి ప్రేరేపణ వల్లనే పోలీసులు హరిజనులపై కాల్పులు జరిపారని మేము అభిప్రాయ పడుచున్నాము. కాబట్టి ప్రభుత్వమువారు వెంటనే న్యాయాధికారిచే న్యాయ విచారణ జరిపించి నిందితులపై తగువర్య తీసుకొనవలెనని మేము విజ్ఞప్తి చేస్తున్నాము."

'కుల మత భేదాలు, ప్రాంతీయ తత్వాలు సమసి పోవాలి'

ముఖ్యమంత్రి ఉద్బోధ : అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటావిష్కరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న రాత్రి సికింద్రాబాద్ బూర్గుల మహాదేవ్ హాల్లో ఆంధ్రప్రదేశ్ అవతరణకు అశువులు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రాన్ని పుష్పహారాన్ని సమర్పించి, ఆ దివ్యపురుషునికి జోహార్లు అర్పించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవము నాడు దేశాభ్యుదయము కోసము ప్రాణాలను సహితము అర్పించిన ఆ మహాత్ముని స్మరించడము ఆంధ్రులందరి కర్తవ్యమని వుద్బోధించారు. సమాజ సౌహార్దతను కార్యకర్తల అధ్యర్యాన జరిగింది. నగర పాలక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి నాయుడు సభకు అధ్యక్షతవహించారు. డాక్టరు కూరి సత్యనారాయణ ముఖ్యమంత్రికి స్వాగతము ఇచ్చారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇలా చెప్పారు: "మనమంతా ఏకీభావము కాందినా, ఏ కులానికి చెందినా భారతీయులమనే భావముతో వుండాలి. మన దేశములో స్వాతంత్ర్య సముపార్జనానంతరము కులమత విచ్ఛిన్నకరశక్తులు విజృంభిస్తున్నవని కొందరు బాధపడుతున్నారు. కాని గతము మెత్తుమీద చూస్తే ప్రజలు మంచివారుగనుక దానిని గురించి ఎక్కువ భీతిచెంద నవసరము లేదేమోనని, అదంతా ప్రమాదము కాబోవడము లేదని నేను అనుకుంటున్నాను. అయితే దక్షిణాదివలె ఉత్తరాదివారితో మనకు సంబంధము వుండకూడదు అని చెప్పేవారు మనలో ఎవరూ లేరు. హరిజనులంతా ఏకముగా వాలని ఒకరంటే, రెండు అంతా ఏకముగావాలని మరొకరు అంటున్నారు. ఇది వాస్తవమైన విషయం. ఈ రోగానికి మందు ఏదో, రోగాన్ని సరిగా గుర్తించివెయ్యాలి. ప్రాంతీయ, కుల, మతభేదాలు పొడడానికి పాటుపడాలి. సర్కారు, రాయలసీమ, తెలంగాణా అనే భావాలు పోవాలి. మత, భాష సంబంధమైన అల్పసంఖ్యాకులకు అవసరమైన విద్యా ప్రదానతగలిగేలు వుండాలి. జాతీయ సమైక్యత అనేది ఒక్కరోజులో జరిగేది కాదు. ఇది నిరంతరము ప్రజలందరు చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, ఆలోచిస్తూ, అప్రమత్తతతో వుండవలసిన విషయం. ఈ జాతీ సమైక్య సాధనకే మన ప్రధానమంత్రి ఢిల్లీలో వివిధ నాయకులతో సమైక్యతా పాటుపోపాయాల గురించి పలుమారులు చర్చించారు. జాతీయ సమైక్యతను పెంపొందించే విద్యావిధానము కూడా రూపొందాలని, అందుకు తగువర్యతీసుకోవాలని సమాజానికి హితైషివారు కొందరు తెలియబరచారు. రాజకీయ స్వాతంత్ర్యముతో పాటు, ఆర్థిక స్వాతంత్ర్యమునకు కూడా మనము బలమైన పునాదులను వేసుకోవాలి. జాతి, కుల, మత రహిత సమాజాన్ని స్థాపించుకోవాలనేది మన కల, మన లక్ష్యం. ఈ కలను నిజముగావడానికి అందరు కృషిచేయాలి. మన మంతా పవిత్రమైన భారతి పౌరులుగా మన రాష్ట్రాలకు దేశానికి పవిత్ర హృదయముతో సేవ చేయడానికి జీవితాలను అంకితము చేసుకోవాలి.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలు వేరు అని భావాలు వుండటము మంచిదిగాదు. కొందరు స్వప్రయోజనము కోసము ఇటువంటి భావాలను బుద్ధి పూర్వకముగా రెచ్చగొట్టడము కూడదు. ముక్కోటి ఆంధ్రులను ఒకటే అనే భావముతో మనము పనిచేయాలి. ఆ విధముగా మనము పనిచేసినట్లయితే మనకు ఉజ్జ్వల భవిష్యత్ వున్నది. అల్లా పనిచేసే శక్తిని మన కందరకు భగవంతుడు ప్రసాదించాలని నేను ప్రార్థిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సాయంత్రము భీపక్ మహాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భములో మాట్లాడుతూ చెప్పారు. సమావేశానికి ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతవహించారు.

రాష్ట్రప్రభుత్వ ప్రచారశాఖ తరపున శ్రీ నరేంద్ర లూథర్, కేంద్రప్రభుత్వ ప్రచారశాఖ తరపున శ్రీ చావలి వెంకట హనుమంతరావు అంగ్లములో మాట్లాడుతూ స్వాగతము చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవము, పంచాయతీరాజ్య ద్వితీయ వార్షికోత్సవము, ప్రణాళిక వారోత్సవము కలిపి ఈ ఉత్సవాన్ని నిర్వహకులు ఏర్పాటుచేశారు.

క్రెమ్లిన్‌లో స్టాలిన్ శరీరం భూస్థాపితం

మాస్కో, నవంబరు 1: సోవియట్ రష్యా చిరకాల నియంత స్టాలిన్ భౌతిక దేహం లెనిన్ సమాధినుంచి తొలగించబడిన మీదట క్రెమ్లిన్ గోడవద్ద ఒకడ్డి గుంటలో వుంచారు. దీనిముందు నల్ల పాలరాతిపై "జె. వి. స్టాలిన్ 1879—1953" అన్నీ అక్షరాలమటుకు చెక్కబడివున్నవి.

స్టాలిన్ సమాధిముందు ఒక డజన్ తెల్లటి పువ్వులకల తొట్టికూడా వుంది. స్టాలిన్ భౌతికకాయానికి అంత్యక్రియలు జరిపి చితాభస్మంమటుకు ఓ పాత్రలో వుంచారని మొదట వదంతులు బయలుదేరినవి కాని అవి యదార్థం కాదని తదనంతరం తేటతెల్లమైనది.

అమ్మకంపన్ను వసూలులో అధికారులవల్ల బాధలు

త్రిసభ్య సంఘంద్వారా దర్యాప్తుకు రాష్ట్ర మిల్లర్ల సంఘం అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 2 : ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం కార్యవర్గం శ్రీ కురుశేటి నాగభూషణం అధ్యక్షతను నిన్న సాయంకాలం ఇక్కడ సమావేశమై అమ్మకం పన్నులు వసూలులో అధికారులు పెట్టే బాధలను గురించి త్రిసభ్య సంఘం విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ త్రిసభ్య సంఘానికి హైకోర్టుజడ్జి అధ్యక్షులుగా వుండాలని, అమ్మకం పన్ను శాఖలో అనుభజ్ఞుడైన అధికారి ఒకరు, రెండవవారు రైసుమిల్లు సంఘ ప్రతినిధి వుండాలని సూచించారు.

గత ఏడాది బిజాపూర్‌కు బియ్యం ఎగుమతి చేసిన మిల్లర్లమీద కేసులు ఉపసంహరించాలని మరొక తీర్మానం చేశారు. ఇందులో ఎగుమతిదార్లు తప్పు లేదని వివరించారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వానికి వివరించడానికిగాను శ్రీయుతులు కె. నాగభూషణం, అడుసుమిల్లి సుబ్బారావు, కె. రోశయ్య, చెరుకూరు అంజయ్యలను రాయబార సంఘంగా నియమించారు.

ప్రభుత్వంతో చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఆహారశాఖ డైరెక్టరువద్ద మిల్లర్లు డిపాజిట్ చేసిన మొత్తాలను ఇచ్చివేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ ఒడంబడిక ప్రకారం బియ్యం సప్లయిలు జరిగినా లక్షరూపాయలవరకు కేంద్రప్రభుత్వంవద్ద మిల్లర్ల డిపాజిట్లు మిగిలివున్నాయి.

అణ్వస్త్రయుద్ధానికి అమెరికా ఉబలాటం

బెర్ట్రాండ్ రస్సెల్ విమర్శ

కార్డిఫ్ (దక్షిణవేల్స్), నవంబరు 2: అవతికొలంలోనే అణ్వస్త్ర యుద్ధం ఆరంభం అవాలనే అభిప్రాయం అమెరికాలో అతి త్వరితంగా వ్యాపిస్తున్నదని బ్రిటిష్ తత్వవేత్త శ్రీ బెర్ట్రాండ్ రస్సెల్ రాత్రి ఇక్కడ అన్నారు.

అణ్వాయుధ పరిత్యాగోద్యమం తాలూకు స్థానికసంఘం అధ్వర్యాన జరిగిన ఒకసభలో ఉపన్యసిస్తూ శ్రీ రస్సెల్ ఇంకా ఇట్లా అన్నారు: అమెరికా విమానదళ సంఘం ఇటీవల ఒక విధానప్రకటన చేసింది. అంత భయంకరమైన ప్రకటనను నే నెన్నడూ చదవలేదు. మానవజాతి మొత్తానికి మరణశిక్ష విధించే పత్రమని అనవచ్చు దానిని. అంత భయోత్పాతం కలిగిస్తోందది. ఇప్పుడు ఈ అణ్వస్త్రయుద్ధ ప్రమాదం అమెరికాలోని యుద్ధాభిలాషులనుంచే కాదు, ఇతరదేశాల వారినుంచి కూడా వచ్చిపడుతోంది.

మద్రాసు, అక్టోబరు 31 : ఇంగ్లండు, యూరప్‌లో భారత కాఫీకి మంచి విక్రయావకాశాలు ఉన్నాయని కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి చెప్పారు. శ్రీ రెడ్డి నాలుగు వారాలు పై దేశాలలో పర్యటించి నిన్న తిరిగి వచ్చారు.

ప్రపంచములో కాఫీ ఉత్పత్తి ఎక్కువైనందున మన కాఫీకి ధర మందముగా ఉందనీ, అయినా మన కాఫీ గింజలకు యూరప్‌లో గిరాకీవుందని శ్రీ రెడ్డి అన్నారు.

శ్రీ సంజీవయ్యకు వోటు: వృద్ధ మాత అంతిమ వాంఛ

కర్నూలు, నవంబరు 1: "మా ప్రాంతం అబ్బాయి ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలిస్తున్నాడంటే, నా కెంతో సంతోషమైంది. మా అబ్బాయిని చూచి, ఓటుచేసి మరణించాలని వుంది" అంటూ ఈనెల 31 వ తేదీన స్వంత నియోజక వర్గమైన కోడుమూరు గ్రామాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యదగ్గరకు వచ్చి ఒక వృద్ధమాత ఆప్యాయంగా అన్నది. ఆమెకు కళ్లు బాగా కనపడనందున మునిమనుమని వెంటబెట్టుకొని శ్రీ సంజీవయ్యను చూడడానికి వచ్చింది.

హైదరాబాదు-అదిలాబాదు డీలక్స్ బస్సులు

నిజామాబాదుమీదుగా మళ్లింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: ఈ నెల 4 వ తేదీనుంచి ఇక్కడినుంచి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరే హైదరాబాదు - అదిలాబాదు డీలక్స్ బస్సు నిజామాబాదు మీదుగా వెడుతుంది. అయితే ప్రోద్దున 6 గంటలకు బయలుదేరే బస్సు మామూలుగా డిచ్‌పల్లి మీదుగానే వెడుతుంది. అదేవిధంగా అదిలాబాదునుంచి 12 గంటలకు బయలుదేరేబస్సు నిజామాబాదుమీదుగా వెడుతుంది. 6 గంటలబస్సు మామూలుగానే వెడుతుంది. రెండురూట్లకు బస్సురేటు మాత్రం ఒకటే.

కనీస వేతనం రు 100 లు

ప్రభుత్వ సిబ్బందికి వుండాలని ముఖ్యమంత్రి

హైదరాబాదు, నవంబరు 1 :— ప్రభుత్వ సిబ్బందిలో ఎవరికీ కూడా రు 100 లకు తక్కువగాకుండా జీతం వుండాలని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గత సాయంత్రం తెలియజేశారు.

వైద్య కళాశాల అసెంబ్లీ లైబ్రరీ హాలుకు ప్రారంభోత్సవం జరుపుతూ జీవన వ్యయం హానికి ఆకాశాన్నంటుతున్నా ఈ రోజులలో ఉద్యోగుల కనీస వేతనం రు 100 లు ఉండటం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. వచ్చే జాలగుయిదేళ్ళలో కనీస వేతనాన్ని రు 100 లు చేయడానికి ప్రభుత్వం తన శాయశక్తులా కృషి చేస్తుందని తెలిపారు.

ఆంధ్ర సెనెట్

మచిలీపట్నం, నవంబరు 1: కృష్ణా జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి ఆంధ్ర విశ్వ విద్యాలయ సెనెటుకు జరిగిన ఉప ఎన్నికలలో గుడివాడ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ చెరుకూరి పిచ్చయ్య చౌదరి ఎన్నిక అయినట్లు ఎన్నికాధికారి శ్రీ బి. రామలింగస్వామి నేడు ప్రకటించారు. మొత్తం పోలైన 700 వోట్లలో శ్రీ పిచ్చయ్యకు 342, మచిలీపట్నం పురపాలక సంఘ సభ్యుడు శ్రీ నాయుడు నాగేశ్వరరావుకు 278, శ్రీ పత్రి కృష్ణమూర్తికి 15, శ్రీ పోలవరపు కుటుంబరావుకు 11, శ్రీ కొంతి వెంకటపతికి 2 వచ్చాయి. 32 వోట్లు చెల్లనివి.

హాట్టీ తుపాన్‌లో 60 మంది మరణం

న్యూఆర్లియన్స్ (లుషియానా), నవంబరు 1: బ్రిటిష్ "హాండురాస్"లో హాట్టీ తుఫానుకు గురియై 60 మందికి పైగా మరణించారని, ఆ ప్రాంతం సరిహద్దులమీద నున్న "యుకాటన్" నుంచివచ్చిన ఒక రేడియోవార్త తెలుపుతున్నది.

10 నుంచి 15 వేలమంది దాకా యిందువల్ల నిరాశ్రయులయ్యారు.

గ్రామాల్లో బావులకు 10 లక్షలు మంజూరు

బెంగుళూరు, నవంబరు 1: మంచినీటి బావి ఒక్కటి కూడా లేని ప్రతి గ్రామంలోనూ అటువంటిది ఒక్కటి తవ్వించడానికి గాను మైసూరు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

అణ్వస్త్రాలపై మారిటోరియం సమస్య

భారత తీర్మానం నెగ్గినా అమెరికా పరీక్షలు ఆపదు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), నవంబరు 2:

అణ్వస్త్ర పాటవపరీక్షలను మరికొంత కాలం నిలుపుదలచేయాలనే భారత్ తీర్మానం ఆమోదించబడినా, దేశభద్రత దృష్ట్యా, కమ్యూనిస్టుప్రమాదాన్ని ఎదుర్కొంటున్న స్వాతంత్ర్యప్రియప్రపంచం భద్రతదృష్ట్యా సమస్తచర్యలు తీసుకొనే అధికారం అమెరికాకు ఉండగలదని అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ డీన్ నిన్న ఐక్యరాజ్యసమితికి చెందిన రాజకీయసంఘానికి సువిదితంచేశారు.

దక్షిణాఫ్రికా జాతివివక్షణ: అమెరికా రష్యాల వాగ్వాదం

5 రాజ్యాల తీర్మానంలో కొద్దిమార్పులు: ప్రతిపాదకులలో డెన్మార్క్, నార్వేలచేరిక

ఐక్యరాజ్యసమితి, నవంబరు 2: దక్షిణాఫ్రికా జాతివివక్ష విధానంపై సమితి ప్రత్యేక రాజకీయసంఘం చర్చ నిన్న కొంతసేపు అమెరికా రష్యాల పరస్పర నిందా తిరస్కారాలతో సాగింది.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ దీనికి అంకురార్పణ చేశాగు. పాశ్చాత్య దేశాలు, ప్రత్యేకం అమెరికా, జాతి వివక్షను సమర్థిస్తున్నవనీ, సర్వప్రతినిధి సభలో దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి ప్రసంగంపై అభిశంసనతీర్మానం వచ్చినప్పుడు అని ఓటు చేయకుండా ఉండిపోవటమే ఇందుకు నిదర్శనమనీ ఆయన అన్నాగు. అమెరికా చేస్తున్న ఆర్థిక ద్రవ్యసహాయమే దక్షిణాఫ్రికా సమితి నిర్ణయాలను నిర్లక్ష్యంచేసే, తన విధానాన్ని కొనసాగించుకొనడానికి తోడ్పడుతోందని కూడా ఆయన అన్నాగు.

దానితో అమెరికా ప్రతినిధి శ్రీ ప్లింప్టన్ లేచి, ఇది ప్రచ్ఛన్నయుద్ధాన్ని పునరుద్ధరించే ప్రయత్నమేనని, రష్యా ఆరోపణలు అధూతికల్పనలనిపించేటంత అబద్ధాలనీ అన్నారు. రష్యా ఈనాడు బెర్లిన్‌లో సాగిస్తున్నదికూడా ఒక విధమైన విచ్ఛేదనాన్నారు. సమితి నిర్ణయాలను నిర్లక్ష్యంచేసింది ఒక్క దక్షిణాఫ్రికాయేకాదనీ, నిన్నగాక మొన్ననే రాతునిబాంబును ప్రేల్చవద్దన్న సమితి అభ్యర్థనను త్రోసిపుచ్చటం ద్వారా రష్యాకూడా సమితి నిర్ణయాలను తుంగలో తొక్కిందనీ శ్రీ ప్లింప్టన్ ఎత్తిపొడిచారు.

తీర్మానంలో సవరణలు

న్యూయార్క్, నవంబర్ 2:

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతివివక్షణ విధానాలను విసర్జించేటట్లు చెయ్యడానికి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదకులు బద్ధులైన దేశాలు విడివిడిగానూ, సమష్టిగానూ చర్యలు తీసుకోడానికి భారత్ నాయకత్వాన రూపొందింపబడిన తీర్మానంలో కొద్ది మార్పులు జరిగినవి. కొత్త తీర్మానం సహప్రతిపాదకులలో డెన్మార్క్, నార్వేలు గత రాత్రి చేరినవి.

భారత్, అఫ్ఘనిస్తాన్, శ్రీలంక, డెన్మార్క్, మలయా, నార్వే, నైజీరియా కొత్తతీర్మాన ప్రతిపాదకులు, మొదటి తీర్మానాన్ని వాలుగు ఆసియా రాజ్యాలూ, నైజీరియా ప్రతిపాదించినవి.

తీర్మానంలోని ప్రధానభాగం సమితి సభ్యులు వ్యష్టిగానూ, సమష్టిగానూ సమితి ప్రణాళికకు అనుగుణమైన సర్వచర్యలతీసుకొనడంద్వారా దక్షిణాఫ్రికా జాతివివక్షణవిధానాలు విసర్జించేటట్లు చెయ్యాలనేభాగం యథాతథంగా వుంది.

జాతివివక్షణవిధానాలను సవరించుకోవడంకుగాక, సమితిప్రణాళికాపరంగా వున్న బాధ్యతలను నిర్వహించవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని సమితి ఖండిస్తున్నట్లు తీర్మానంలో కొత్తగా చేర్చబడింది.

తీర్మానంలో కొత్తగా చేర్చబడిన అంశం ప్రకారం సమితి ప్రత్యేక రాజకీయసంఘం నివేదిక ఆధారంగా సమితి సభ్యులు తమ తమ ప్రభుత్వాలకు ఈ విషయమై సలహాలు ఇవ్వవలసి వుంటుంది. ఈ సలహాలు ఆధారంగా సమితి సభ్యులు తమ తమ ప్రభుత్వాలకు ఈ విషయమై సలహాలు ఇవ్వవలసి వుంటుంది. ఈ సలహాలు ఆధారంగా సమితి సభ్యులు తమ తమ ప్రభుత్వాలకు ఈ విషయమై సలహాలు ఇవ్వవలసి వుంటుంది.

కామన్‌వెల్తు సమస్యల పరిష్కారంలో పత్రికలబాధ్యత

ప్రెస్ యూనియన్ : మహాసభల్ని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, నవంబరు 2:

కామన్‌వెల్తు పద్ధతిలో గొప్ప విశేషమున్నదని, ముందు గూడా ఇది ఇట్లాగే వుంటుందని ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నేడు కామన్‌వెల్తు ప్రెస్‌యూనియన్ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

కామన్‌వెల్తులో వచ్చే భవిష్యత్ పరిణామాలు ఏమిటో, కామన్‌వెలు విషయంలో ఏరకమైన సమస్యలను ఎదుర్కొనవలసి వుంటుందో తాను ఇప్పుడు చెప్పలేమని కూడా శ్రీనెహ్రూ చెప్పారు.

"ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవడానికి తగినమార్గాలు ఎప్పుడూ వుండగలవనే నేను ఆశిస్తున్నాను. అదీగాక పత్రికలు కూడా ఈ విషయంలో తగు పాత్రను నిర్వహించగలవు కూడాను."అని ప్రధానమంత్రి అన్నారు.

ఈ సందర్భములో శ్రీ నెహ్రూ వర్తమాన భారతదేశ నిర్మాణానికి ఆధారమైన సాంస్కృతిక, చారిత్రక రాజకీయ కారణాలను వివరించారు. ఒకరికి ఎంతో స్పష్టము అనుకున్న విషయం ఇంకొకరికి అట్లా కనిపించకపోయే పరిణామాన్ని అర్థంపడటము జరుగుతుంది. కాని ఈ పరిస్థితికి కారణమవున్న సర్వవిషయాలు అర్థమైతేనే గాని అది అట్లా ఎందుకు జరుగుతూవుందో అర్థముకాదు. ఈ సందర్భములో కూడా పత్రికలు చేయవలసిన పని చాలావుందని అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యము గూర్చి మాట్లాడుతూ ప్రభుత్వము ఆ స్వాతంత్ర్యమును ఎంతమాత్రము కుంటిపము చేయరాదని, ప్రకటించారు. అయితే భారతదేశములో మేము పత్రికలపై కొన్నిరకములైన నిషేధాలను వుంచడము మంచిదే మోనని భావిస్తున్నాము. ఈ నిషేధాలు రాజకీయులకు సంబంధించినవిగావు. పత్రికలలో వ్రాసిన వ్రాతలవల్ల ఆయా వర్గాలమధ్య ఆవేశాలు కావేశాలు పెరిగి సంఘర్షణలు కూడా విర్పడే ప్రమాదము కన్పించినప్పుడు కొన్ని నిషేధాలు అవసరమవుతున్నాయి. అటువంటి నిషేధాలను గూర్చే మేము ఆలోచిస్తున్నాము. కాని ఆ పనిమాత్రము చేయలేదు. ప్రజలలో సద్భావము అంటూవుంది గాబట్టి వారు పత్రికలలో వ్రాసే వ్రాతల విషయంలో కొంత సంయమనాన్ని చూపగలరనే నమ్మకముతో అటువంటి నిషేధాలను కూడా మేము విధించలేదని అన్నారు.

ఈ సభకు 14 కామన్‌వెల్తు రాజ్యాల నుంచి సంపాదకులు, పత్రికా ప్రచురణకర్తలు హాజరైనారు. ఇవి రెండు రోజులపాటు జరుగుతాయి.

సభాధ్యక్షుడు శ్రీ గావిన్ ఆస్టర్ నెహ్రూకు స్వాగతము చెప్పారు. భారతదేశమునే శ్రీ నెహ్రూ ప్రధానమంత్రిగా వున్నంతవరకు కామన్‌వెల్తు విచ్ఛిన్నము కావడమనేది వుండదని ఆయన చెప్పారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు: "భవిష్యత్ పరిణామాలు ఎల్లా వుంటాయో నాకు తెలియదు. ఎవరు చెప్పలేరుకూడా, అయితే ఈ రకమైన అనుబంధము చాలామంచిది. అది కొనసాగాలని నా అభిప్రాయం. ఒక రాజ్యముపై మరొక రాజ్యముచే రాజకీయమైన, ఆర్థికమైన వత్తిడిగాని, ఇతర రకమైన వత్తిడిగాని, ఇతర రకమైన వత్తిడిగాని వాంఛనీయముకాదు. అటువంటి బలవంతపు పద్ధతులు ఇప్పటికు ఎంతమాత్రము చెల్లవు. అంతేగాక ఈ పద్ధతులవల్ల విపరీతపు ఫలితాలు గూడా ఏర్పడుతాయి. ఎవరిని బలవంతము చేయ చూస్తున్నామో వారు ఎదురు తిరిగే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇది ఒక బల ప్రదర్శనముక్రింద పరిణమిస్తున్నది. కొబట్టి నిజమైన సత్సంబంధములో బలవంతముగాని, ఆధిపత్య లక్షణముగాని, వత్తిడిగాని వుండకూడదు. ఈ లక్షణాలు లేనిదే సరియైన సంబంధము. అందువలననే మేము స్వాతంత్ర్యము వచ్చిన వెంటనే కామన్‌వెల్తులో చేరాం. ఈ చేరటం నాటుకు నాకు చాలా ఇష్టమైన విషయం. భారత ప్రజలు కూడా ఈ సంబంధాన్ని హర్షించారు."

భారతదేశము అభివృద్ధిని గురించి మాట్లాడుతూ ఈ అభివృద్ధి మహాత్మా గాంధీ నాయకత్వములో జరిగిన స్వాతంత్ర్య పోరాటముచేత నియమితమై సాగుతోందని, ఆ పోరాటము మామూలు రాజకీయపు పద్ధతుల ద్వారా జరిగింది కాదని శ్రీ నెహ్రూ చెప్పారు. "మహాత్మాగాంధీ సాగించిన పోరాటము అతి విప్లవాత్మకమైంది. శాంతియుతమైన పద్ధతులమీద సాగింది. ఇందులో ఇతరుల మీద దెబ్బతీయడమనేదేలేదు. పైగా మా మనస్సులను మేము చక్కదిద్దుకోవడము ఎదిరిపక్షము నందుకూడా సహవాసాన్ని చూపించడము ఈపోరాటముప్రధానలక్షణాలు ఈ ఉద్యమం కోట్లకొలది భారత ప

తోళ్ల పరిశ్రమ మండలి

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 1: సామ్యవాదసరళి సమాజసాపన ఇంకా చాలా దూరంవున్నదనిముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అభిప్రాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక తోళ్ల మండలికి ప్రారంభోత్సవము చేస్తూ అనతి కాలములోనే భారతప్రభుత్వము ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ సహకారంతో అఖిలభారత తోళ్ళకమిషను ఏర్పాటు చేయగలరని ఆశిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. తాత్కాలిక మండలి స్థానే ఉత్తరోత్తరా చట్టబద్ధమైన మండలి నిర్వడుతుందని చెప్పారు. ఖద్దరు పరిశ్రమ తరువాతి ప్రముఖమైనది తోళ్లపరిశ్రమయేనని చెప్పారు.

"జాతీయ సంపదలో 60% 18కుటుంబాలకు పరిమితమైయున్నట్లు చదివాను. దీనినిబట్టి సామ్యవాదసరళి సమాజస్థాపనకు ఎంతదూరములో వున్నామో తెలుస్తుంది. పేదవర్గాలవారి సంక్షేమంకోసం ప్రయత్నించాలి. తోళ్ళపరిశ్రమ పేదవారికింద వుంది. వచ్చే స్వల్పలాభాలను వరిశ్రలు తీసుకుంటున్నారు.

వాయుడమ్మ సంఘం 2 కోట్ల 70 లక్షలు ఖర్చుఅయ్యే సమగ్ర ప్రణాళికను సూచించారు. తృతీయ ప్రణాళికలో అందుకోసము కోటిరూపాయలు కేటాయించబడింది. మిగిలిన సొమ్ము ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ నుండి లభించగలదని ఆశిస్తున్నాను. వచ్చే శాసనసభ సమావేశములో తోళ్ళ పరిశ్రమ మండలి ఏర్పాటుకు బిల్లు ప్రతిపాదించబడుతుంది. ముసాయిదాబిల్లును భారతప్రభుత్వానికి పంపి, రాష్ట్రపతి అనుమతిని తెప్పిస్తాము.

రు 6 కోట్ల విలువగల ముడిచర్మాలు పదునుచేసే నిమిత్తము ఇతర రాష్ట్రాలకు పంపవలసివస్తోంది. ఇతర రాష్ట్రాల నుండి పదును చేసినతోళ్లు తెప్పించుటకు రాష్ట్రము రు 2 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇది ఆగిపోవాలి. అందుకు శీఘ్రముగా ఆంధ్రప్రదేశ్ లోతోళ్లి పదునుపరిశ్రమను వృద్ధిచేయడము అవసరం అని ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ పదును కేంద్రాన్ని స్వాధీనము చేసుకొని దానిని పరిశోధన, శిక్షణకేంద్రముగా, ఏర్పాటు చేయవలచినట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు.

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ తోళ్లపరిశ్రమ మండలికి అభివృద్ధిపథశాల అమలుబాధ్యతను అప్పగించడము ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తోళ్ల పరిశ్రమను సహకారపద్ధతులో సంఘటితము చేయాలని వాయుడమ్మ సంఘము సూచించిందన్నారు. బ్లాకుల స్థాయిలో తోళ్ల పరిశ్రమకు సహకార సంఘాలను ఏర్పాటుచేయాలని వారు సూచించారని చెప్పారు.

తోళ్ల పరిశ్రమకు కేంద్ర అపెక్సు సహకారవ్యవస్థను ఏర్పాటుచేసే ఉద్దేశ్యముకూడా వుందని అన్నారు.

మండలి అధ్యక్షుడు శ్రీ వాయుడమ్మ స్వాగతోపన్యాసములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, దేశమునంతకు సేదుసుదినమనీ, అందుకు కారణము భారతదేశములో తోళ్ల పరిశ్రమకు మండలి ఏర్పడటము ఇదే ప్రథమమని అన్నారు. ముఖ్యమంత్రి, లఘుపరిశ్రమలమంత్రి శ్రద్ధ ఫలితముగా ఈ మండలి ఏర్పడిందనీ, పరిశ్రమ అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక తయారై సిద్ధముగా వున్నదని చెప్పారు. ఉపాధ్యక్షుడు శ్రీ టి. జి. అయ్యర్ దాసు వందనసమర్పణ చేశారు.

క్రిందటి శనివారంనాడు భారత సింహళదేశాలమధ్య త్రప్రథమంగా ఒక వ్యాపార ఒడంబడిక కుదిరింది. సింహళ వ్యాపారమంత్రి శ్రీ టి. బి. ఇల్లింగరత్నే, భారత పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి. ఒడంబడిక పత్రాలమీద సంతకాలు చేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అటవీ శాఖమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి. అక్టోబరు 27 న తిరుపతిలో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

'కేరళ మిశ్రమ ప్రభుత్వం కడకంటా సాగాల్సిందే'

నెహ్రూ సలహా: శ్రీ శంకర్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 31: "కేరళలో కాంగ్రెసు ప్రజాసోషలిస్టుల మిశ్రమ ప్రభుత్వం చివరవరకూ పనిచేస్తుందనడంలో ఎంతమాత్రం సందేహం అక్కర్లేదని" కేరళ ఉపమంత్రి శ్రీ ఆర్. శంకర్ అన్నారు.

శ్రీ శంకర్ యిక్కడ జరుగనున్న రాష్ట్ర సహకారమంత్రుల సమావేశానికి వచ్చారు. వారు నెహ్రూను కల్సుకుని, తనరాష్ట్ర పరిస్థితులను వివరించవని చెప్పారు.

"ఎటువంటి ఆటంకం లేకుండా యీ మిశ్రమ ప్రభుత్వం చివరికంటా పనిచేసేందుకు అవసరమైన ప్రయత్నాలు జరగాలని" శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారని ఆయన చెప్పారు.

తాను శ్రీ నెహ్రూను కేరళలో కనీసం ఒక్కరోజైనా, ఎన్నికల ప్రచారానికైనా పర్యటించమని కోరానని, ఆయన అందుకు అంగీకరించారనీ, కార్యక్రమం శ్రీ ఢేబర్‌తో సంప్రదించి ఏర్పాటుచేస్తామనీ శ్రీ శంకర్ వెల్లడి చేశారు.

పార్లమెంటరీ స్థానాలకు అభ్యర్థుల జాబితాను అఖిలభారత కాంగ్రెసు కమిటీకి సమర్పించడం జరిగిందనీ తత్సంబంధంలోనే శ్రీ ఢేబర్ నవంబరు 16న కేరళ రాగలరని ఆయన చెప్పారు.

పి. ఎస్. పి తో కాంగ్రెస్ ఎన్నికల పొత్తువిషయమై, అడగ్గా, పి. ఎస్. పి. కేంద్రస్థానాలు కేటాయించబడ్డాయనీ బరే యీ స్థానాలుగింటిలో ఏ ఒక్కటైనా, ఎ. ఎస్. పి. మరో పార్టీకి యిస్తున్నట్లయితే, కాంగ్రెసు అస్థానంలో తన అభ్యర్థిని నిలబెడుతుందనీ, వెల్లడి చేశారు ఆయన.

మైసూర్లో నూనెశుద్ధికర్మాగారం

బెంగళూరు, అక్టోబరు 31: మైసూర్ ప్రయివేటు రంగంలో ఒక నూనెశుద్ధికర్మాగారం స్థాపించే విషయమై కేంద్రంతో మైసూర్ ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ జెట్టి చేనుపతికలవారికి వెల్లడిచేశారు. అందుకు అంటే నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పేటందుకు అనువైనవి ప్రదేశాలు, మంగళూర్, కారవార్‌లు రెండేనని కూడా ఆయన అన్నారు.

ఆనంద జ్యోతులను వెలిగించండి
పొదుపు చేస్తూ ఆర్జించండి

ఈ దీపావళి మీకు ఆనంద, సౌభాగ్యములు నొసగుగాక! మా పొదుపు ప్రణాళికలు మీ సౌభాగ్యం దోహదకారులు కాగలవు.



దేనా బ్యాంక్

దేవ్ కరన్ నాన్‌జీ బ్యాంకింగు కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: దేవ్ కరన్ నాన్‌జీ బిల్డింగ్సు, హార్నిమన్ సర్కిల్ ఫోర్ట్, బాంబే-1.
100 బ్రాంచీలు. 28 సేవ్ డిపాజిట్ బాక్సులు గలవు.
ప్రవీణ్‌చంద్ర వి. గాంధీ మేనేజింగ్ డైరెక్టర్.

DB/SE/24

ప్రతి పంటకు భూమి విస్తీర్ణం నిర్ణయించాలని ఆలోచన

—శ్రీ పాటిల్ వెల్లడి

బొంబాయి, అక్టోబరు 31: ఫలానా పంట ఇన్ని ఎకరాలకు మించిన భూమిలో పండించకూడదనే శాసనం ఏదో ఒకటి రూపొందించడం గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన సమయం వచ్చిందని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ చెప్పారు. అయితే ముందు దీన్ని గురించిన వివరాలు సేకరించి, దీని ఫలితాలు ఎలా వుండగలవో ఊహించుకోవాలి గనుక, అదంతా పూర్తయి శాసనరూపం ధరించేవరికి ఐదేళ్లు కూడా పట్టవచ్చని సూచించారు.

మహారాష్ట్ర వాణిజ్య మండలి 84 వ వార్షికోత్సవ ప్రధాన అతిథిగా మాట్లాడుతూ శ్రీ పాటిల్ ఇంకా ఇలా అన్నారు:

"గత కొద్ది సంవత్సరాలుగా పౌరులు ఎక్కువ భూమిలో పండిస్తూ వచ్చారు. నూనె విత్తులు, ప్రత్తి, ఇతర విదేశీ ద్రవ్యసాధనకు తోడ్పడే పంటలు, నిర్బంధం చేసే స్థాయికి వెళ్లారు. యం. పి, బీహార్, పంజాబ్‌లు చెరుకుపంటకు తగవు. అయినా పండించారు. దాదాపు 10 లక్షల అదనపు భూమి ఈ పంటక్రింద కొచ్చింది. దీని ఫలితంగా ఈ నాడు 14 లక్షల టన్నుల పంచదార మిగిలిపోయింది. కొనేవాళ్లు లేరు."

"పంటల భీమా పథకం పంజాబ్‌లో ప్రవేశపెట్టి చూద్దామని వున్నది. కాని ఏ కంపెనీ కూడా ఇందుకు సిద్ధపడదు. కారణం, మన వ్యవసాయం వాతావరణ పరిస్థితులపైనే ఎక్కువగా ఆధారపడి వుండటం. ప్రభుత్వం రు 10 కోట్లు విడిగా తీసివుంచడం ఇందుకు ఒక పరిష్కారమార్గం. అయితే ఇది వినియోగదారులకు నష్టదాయకం కావచ్చు."

"దేశంలో అనేక కోట్ల వరదలు సంభవించినా, ఈ ఏడు ఆహార ధాన్యాల ధరలు ఎక్కడా పెరగలేదు."

"అమెరికాసంచిగాని మరదేశం నుంచిగాని ప్రత్తిని కూడా తెప్పించి బాగా నిల్వచేసి వుంచాలని ప్రభుత్వ అభిప్రాయం. ఇది ప్రత్తిధర స్థిరీకరణకు తోడ్పడుతుంది."

చక్కెర ఉత్పత్తి ఆర్డినెన్సు

నిబంధన ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: చక్కెర ఉత్పత్తిని క్రమబద్ధం చేయటానికి ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సుప్రకారం భారతప్రభుత్వం కొన్ని నిబంధనలను రూపొందించింది. 1961 నవంబర్ 1 నుంచి ఇవి అమలులోకి వస్తాయి. 1961-62 లో ఉత్పత్తిని 1960-61 నాటి ఉత్పత్తిస్థాయిలో 90 శాతానికి పరిమితం చేయటం లక్ష్యంగా ఉంటుంది. ముఖ్యంగా కొన్నిరకాల ఫ్యాక్టరీల విషయంలో యీ నిబంధనలు కొన్ని రకాలను పేర్కొంటున్నాయి. ఈ ఫ్యాక్టరీలలో కొత్తఫ్యాక్టరీలు, కొద్దిపాటి పరుకును ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు ఉత్పత్తిశక్తిని బాగా విస్తరింపజేసుకోటానికి లైసెన్సులన్న ఫ్యాక్టరీలు ఉన్నాయి.

ఇదివరకే స్థాపింపబడి 1961-62 లో విస్తరణకార్యక్రమం మేదీ లేకుండా వున్న ఫ్యాక్టరీలవిషయంలో 1959-60 లేదా 1960-61 లో ఏ సంవత్సరం ఎక్కువ ఉత్పత్తి అయితే, అందులో 90 శాతం లక్ష్యంగా నిర్దేశించారు. అయితే యీ రెండుసంవత్సరాలలోను ప్రతిసంవత్సరము 11 వేల మెట్రిక్ టన్నులకంటే తక్కువ ఉత్పత్తిచేసిన ఫ్యాక్టరీల విషయంలో ఆ రెండేళ్ళలోను ఏసంవత్సరం ఎక్కువ ఉత్పత్తి అయితే దానికంటే తక్కువగా కోటా నిర్దేశింపబడరాదని యీ నిబంధనలు స్పష్టంచేస్తున్నాయి. 1959-60, 60-61 లో 11 వేల మెట్రిక్ టన్నులలో 2/3 వంతులకంటే గూడా తక్కువ ఉత్పత్తిచేసిన ఫ్యాక్టరీలకు అసలు ఎలాంటి కోటాకూడా నిర్ణయించరాదు.

గ్రామాల పరిస్థితులు మెరుగు పరుస్తేనే దేశాభివృద్ధి

ప్రజా సేవాభావం అలవర్చుకోవాలని తిరుపతి కళాశాల విద్యార్థులకు శ్రీ నరసింహం హితవు

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, అక్టోబరు 26: "దేశజనాభాలో 82 శాతం ప్రజలు గ్రామాల్లోనే నివసిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు సహాయంచేసి, గ్రామాల పరిస్థితిని మెరుగు పరచకపోతే, మన దేశ పరిస్థితి మెరుగవదు" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ సి. నరసింహం గత సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల నుద్దేశించి ఉపన్యసిస్తూ చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. గోవిందరాజులునాయుడు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గోవిందరాజులునాయుడు శ్రీ నరసింహంగారిని పరిచయంచేస్తూ ఆయన దేశభక్తిని ప్రశంసించారు. ఏదోఒక విధంగా ఆయన సేవను ప్రభుత్వం వినియోగించుకోవాలన్నారు.

శ్రీ సి. నరసింహం తమ ఉపన్యాసంలో యింకా యిలా చెప్పారు:

"యువక తరంవారి స్వభావ నడవడికలను తీర్చిదిద్దే స్వభావం విశ్వవిద్యాలయానికుంది. గ్రామీణ స్థాయి నుండి సాధించవలసిన పురోభివృద్ధి చాలా ఉంది. ఈ అభివృద్ధిని సాధించవలసినది గ్రామీణ ప్రజలు. వాళ్లలో స్వయం సహాయ భావం కల్పిస్తే మన లక్ష్యసాధన సులువవుతుంది. ప్రణాళికలను రూపొందించవచ్చు. కాని ఉన్న ఇబ్బందుల్లా వాటిని అమలు జరుపడంలోనే. స్వయం సహాయం, క్రమశిక్షణ, అనుకున్న ప్రకారం ఏ పనిని ఏది చేయవలెనో అది చేయడం చాలా ముఖ్యమైనవి. స్వయం సహాయ సూత్రావరణ గ్రామీణ ప్రాంతాల స్వరూప స్వభావాలను మార్చివేసేందుకు తోడ్పడుతుంది. గ్రామాల్లో పరస్పర సహాయం కష్టం గనుక గ్రామీణులు ఒకరితో ఒకరు సహకరించేట్లు చూడాలి. విద్యార్థి దశనుండే సమాజ పరస్పర సహాయ భావాన్ని పెంపొందించాలి. ఏదో ఒక విధంగా ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ ప్రతిదినమూ కొంతకాలాన్ని కేటాయించుకోవాలి. ఇలా చేయడం విద్యార్థులకు సులువు. ఇప్పటినుండే విద్యార్థులు యిలాంటి అలవాటును అలవర్చుకొనకపోతే తరువాత అలవర్చుకోవడం కష్టము.

ఆహారోత్పత్తి, జాతీయాదాయం పెరిగినా చేయవలసింది చాలా ఉంది. మూడవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు రు. 305 కోట్లు మాత్రమే కేటాయించారు. అందులో రు. 75 కోట్లు ఆహారోత్పత్తికి, రు 65 కోట్లు విద్యుదుత్పత్తికి కేటాయించారు.

తరువాత నిరక్షరాస్యతా నిర్మూలనకు ప్రాధాన్య మిచ్చి, అందుకు రు. 16 కోట్లు కేటాయించారు. గనుక ఉన్నత విద్యకు ఉపాధ్యక్షులు చెప్పినట్లు ఎక్కువ కేటాయించలేకపోయారు. కాని విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయ విరాళాల సంఘం నుండి సహాయం పొందుతూంటుంది.

దేశంయొక్క రాష్ట్రంయొక్క శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం ఆయా పథకాలకు ప్రాధాన్యతలను నిర్ణయించడంలో దూరదృష్టి వహించాలి. విద్య మూడు విధాలుగా (ప్రాథమిక, మాధ్యమిక విద్య; సాంకేతిక విద్య; విశ్వవిద్యాలయ విద్య) విభజించబడినది. నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు ప్రతి రాష్ట్రము శాసనం చేసింది. మన రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్య నత్యసించవలసిన 90 శాతం బాలురు, 75 శాతం బాలికలు పాఠశాలకు వస్తున్నారు. మిగతా పిల్లలు పాఠశాలకు రాకపోవడానికి కారణాలు తెలుసుకోవాలి. ఇప్పటికే ఎన్నో పథకాలు అమలు జరుగుతున్నాయి. ఇవి సరిగా అమలు జరగడం లేదు. ఇందుకు ప్రజలు సహకరించాలి. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో కృషిచేయవలసి వుంటుంది.

మధ్యతరగతి వారికి ఉన్నత విద్యకు ఉపాధ్యక్షులు చెప్పినట్లు ఎక్కువ కేటాయించలేకపోయారు. కాని విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయ విరాళాల సంఘం నుండి సహాయం పొందుతూంటుంది.

దేశంయొక్క రాష్ట్రంయొక్క శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం ఆయా పథకాలకు ప్రాధాన్యతలను నిర్ణయించడంలో దూరదృష్టి వహించాలి. విద్య మూడు విధాలుగా (ప్రాథమిక, మాధ్యమిక విద్య; సాంకేతిక విద్య; విశ్వవిద్యాలయ విద్య) విభజించబడినది. నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు ప్రతి రాష్ట్రము శాసనం చేసింది. మన రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్య నత్యసించవలసిన 90 శాతం బాలురు, 75 శాతం బాలికలు పాఠశాలకు వస్తున్నారు. మిగతా పిల్లలు పాఠశాలకు రాకపోవడానికి కారణాలు తెలుసుకోవాలి. ఇప్పటికే ఎన్నో పథకాలు అమలు జరుగుతున్నాయి. ఇవి సరిగా అమలు జరగడం లేదు. ఇందుకు ప్రజలు సహకరించాలి. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో కృషిచేయవలసి వుంటుంది.

విద్య, సహకార రంగాలలో అనధికార నిర్వహణ

వివిధ రాష్ట్రాల సహకారశాఖామంత్రుల సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: వికేంద్రీకరణ, విద్య, సహకార శిక్షణరంగాలలో అనధికార నిర్వహణనుగురించి రెండురోజులుగా సమావేశమవుతున్న రాష్ట్రాల సహకారశాఖా మంత్రులు నేడు కొన్ని సిఫార్సులు చేశారు. సమావేశం నేటితో ముగిసింది.

వీటి నిర్వహణబాధ్యతను జాతీయ సహకారసంఘానికి, రాష్ట్ర సహకార సంఘాలకు బదిలీచేయాలని ఈ సమావేశములో సూచించారు. చిన్నతరహా సహకార శిక్షణకేంద్రాలను రాష్ట్రసంఘాలకు అప్పగించాలని, మధ్యతరహా కేంద్రాలను రాష్ట్రప్రభుత్వాలు అంగీకరిస్తే రాష్ట్రసంఘాలకు, లేకపోతే కేంద్రసంఘానికి అప్పగించాలని సూచించారు.

కేంద్రంలో సహకారశిక్షణ, విద్యకు సంబంధించిన బాధ్యతలను జాతీయ సహకారసంఘానికి అప్పగించాలని, ఇందుకు కేంద్రప్రభుత్వ ఆమోదంతో ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించాలని సిఫార్సు చేశారు. ఈ సంఘంవారు సీనియర్ సిబ్బందికోసం ఒక శిక్షణ కళాశాలను నడుపుతారు. పరిశోధనకు కావలసిన కార్యక్రమాలను రూపొందించి, రాష్ట్రసంఘాలు నడపడానికి నిరాకరించినమధ్యతరహా శిక్షణకేంద్రాల బాధ్యతను ఈసంఘంవారువహిస్తారు.

వ్యవసాయోత్పత్తి మార్కెటింగ్ సహకారసంఘాలు అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గుర్తించి, త్వరలోనే అత్యవసర వ్యవసాయవస్తువుల విషయంలో ఒకస్థిరమయిన ధరలవిధానాన్ని అవలంభించాలని సిఫార్సు చేశారు. వ్యవసాయోత్పత్తి విషయంలో సహకార సంఘాల బాధ్యత సాధ్యమైనంతకు పెరుగుతూండటంవల, రాకట్లపై రుణం సంబంధాలు చేయడం వంటి సౌకర్యాలు స్టేట్ బ్యాంకువారు ఎక్కువగా కలుగచేయాలని చెప్పారు. సహకారమార్కెటింగ్ ను విస్తరింపచేయకుండా భారీ ఎత్తున ఋణసౌకర్యాలు కలుగచేయడం అవాంఛనీయ పరిస్థితులకు దారితీస్తుందనుకనుక సహకార మార్కెటింగ్ సంస్థలకు ఋణసంస్థలకు మధ్య ఒక విధమయిన నిర్మాణాత్మకమయిన, నిర్దిష్టమయిన సంబంధ బాంధవ్యాలను సృష్టించాలని సూచించారు.

సహకారపద్ధతిలో కొనుగు, ప్రత్తి ఉత్పత్తిచేసినప్పుడు అభివృద్ధి బాగా కనిపించిందని తెలిపారు.

కరవుభత్యాన్ని జీతంతో కలపాలి

ప్రభుత్వానికి కార్మిక సలహామండలి సిఫారు

హైదరాబాదు, అక్టోబరు 31:— ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలోని కార్మికుల జీతముతో కరవుభత్యము నంతను కలిపివేయాలని ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ నేడు సమావేశమైన రాష్ట్ర కార్మిక సలహాసంఘం ఒక తీర్మానము చేసింది. సమావేశానికి కార్మికశాఖ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కూలీలకు కనీస మజూరీల అమలు బాధ్యతను పంచాయతీ సమితులకు అప్పగించాలని ప్రభుత్వము తెచ్చిన ప్రతిపాదనను సలహామండలి ఆమోదించింది.

కత్తి కందిపప్పు అమ్మినందుకు రు 3000 జుల్మానా

గుడివాడ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎ. వెంకటేశ్వరరావు—కత్తి కందిపప్పు అమ్మినందుకు శ్రీ ఎండూరి నాగేశ్వరరావుకు రు 300, కత్తిపాలు అమ్మినందుకు మేరాము బాలనారాయణకు రు. 200, గుత్త రాజారావుకు రు. 100, అట్లూరి గోపాలకృష్ణయ్యకు రు. 100 కత్తి నిరోధక చట్టం క్రింద జుల్మానాలు విధించారు.

Vijaya PRINTED POPLINS

విజయ ప్రింటెడ్ పాప్లినులు
అందముగా, అమరికగా
పదియేండ్ల వయసు పిల్లలకు
మరియు యువతులకు
సరిపోవు వస్త్రములు

అనేక రంగులలో ఆకర్షణీయమైన ప్రింటింగుగల
పరికిజీ, జాకెటు వస్త్రములు
ది విజయ మిల్సు కంపెనీ లిమిటెడ్, అహమదాబాద్.

మరియు పాప్లిను, ప్రింటెడ్ జాయిల్సు లినోలు, టెక్కులు, గాబర్డీను.

SRB/VM/02

కేశ శృంగారములోని సొగసు దనము



స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్ కేస్టర్ ఆయిల్ వాడి కేశ శృంగారములోని సొగసుదనమును పొందండి. ఈ తల నూనె మీకేశములను మృదువుగా మరియు మనోహరముగా ఉంచుతుంది.



శిరోజాలంకరణకు సూచనలు: తలకు స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్ కేస్టర్ ఆయిల్‌ను రాసి నున్నగా దువ్వుకోండి. తలకు వెనుక భాగము దిండుతో మరివేయండి. జడను సైడ్-మరివేసి కరేంకుండా ఉండేలాగా పిన్నులు పెట్టండి; మిగిలిన జడను పడక పైభాగ ప్రేలాడేలాగా ఉండనీయండి. (1వ. బొమ్మ) ఈ జడతో పిన్నులుంచేసి రిబ్బనును కట్టండి. (2వ బొమ్మ)

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

ఉచిత* ఒక దువ్వెన్ను ఉచిత బహుమానము స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్ కేస్టర్ ఆయిల్ పెద్ద సీసా ప్రతిదానితో

*పరకు వస్తువులకు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747 Hyderabad 5703